# ప్రజా గొంతుక

తెలుగు డిజిటల్ పత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ



విలేకర్లు కావలెను

ప్రజా గొంతుక

దిన పత్రిక & చానల్‌లో తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాలకు స్టాఫ్ రిపోర్టర్లు మరియు అన్ని నియోజకవర్గాలలో,మండలాల్లో రిపోర్టర్లు కావలెను.

ఆసక్తి కలిగిన యువతి యువకులకు అవకాశం కలదు.

సంప్రదించండి 9948686969



తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంచిక :540 (కాంప్లిమెంటరీ కాపీ) పేజీలు : 12మంగళవారం 24 డిసెంబర్ 2024

Digital Edition


## పుష్ప 2లో పోలీసులను

# అవమానించే సీన్స్

## పుష్ప 2 సినిమాపై పోలీసులకు ఫిర్యాదు



ప్రజా గొంతుక డెస్క్ అల్లు అర్జున్ సంధ్య థియేటర్ ఘటనపై ఇంకా చర్చ జరుగుతూనే ఉంది. సీఎం రేవంత్ అసెంబ్లీలో మాట్లాడిన దగ్గర్నుంచి ఎవరో ఒకరు అల్లు అర్జున్ పై, పుష్ప 2 సినిమాపై కామెంట్స్ చేస్తూనే ఉన్నారు.ముఖ్యంగా కాంగ్రెస్ నేతలు అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పై, సంధ్య థియేటర్ ఘటనపై, పుష్ప 2 సినిమాపై మాట్లాడుతున్నారు.తాజాగా కాంగ్రెస్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న నేడు పుష్ప 2 సినిమాపై ఫిర్యాదు చేశారు. మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా మేడిపల్లి పోలీస్ స్టేషన్లో పుష్ప 2 సినిమాపై తీన్మార్ మల్లన్న పోలీసులకు ఫిర్యాదు చేశారు. అనంతరం మీడియాతో మాట్లాడారు.సందర్భంగా తీన్మార్ మల్లన్న మాట్లాడుతూ.. థియేటర్ కి వెళ్లి మరీ నేను పుష్ప 2 సినిమా చూశాను. సినిమాలో కొన్ని సన్నివేశాలు చాలా దారుణంగా ఉన్నాయి. ముఖ్యంగా పోలీసుల పట్ల చిన్నచూపు చూసే విధంగా, గంధపు చెక్కల స్మగ్లర్ పెద్ద హీరోగా, స్మగ్లర్ వచ్చి పోలీస్ ఆఫీసర్ కారును ఢీ కొట్టి పోలీస్ ఆఫీసర్ స్విమ్మింగ్ పూల్ లో పడిపోయిన తర్వాత ఏకంగా స్విమ్మింగ్ పూల్ లోనే హీరో అల్లు అర్జున్ ఉచ్చ పోయడం సీన్స్ ఉన్నాయి.ఇలాంటి సీన్స్ పోలీసులను చాలా అవమానించడమే. దీనిపైన డైరెక్టర్ సుకుమార్, నిర్మాతలు, హీరో అల్లు అర్జున్ పై చర్యలు తీసుకోవాలి. చట్టరీత్యా ఆ సీన్ కట్ చేయాలి. ఇలాంటి సీన్లకు, ఇటువంటి సినిమాలకు సెన్సార్ బోర్డు ఎందుకు అనుమతిస్తుంది. సెన్సార్ బోర్డులో ఏం జరుగుతుంది అని ప్రశ్నించారు.



# జనవరి నుంచి ఈ ఫోన్లలో వాట్సప్ సేవలు బంద్..

ప్రజా గొంతుక డెస్క్ యూజర్లకు కొత్త తరహా ఫీచర్లను అందించడంతో పాటు భద్రతాపరంగానూ వాట్సప్ ఎప్పటికప్పుడు చర్యలు తీసుకుంటూ ఉంటుంది.యాప్‌లో బగ్స్ ఉంటే సరిచేయడంతో పాటు లేటెస్ట్ సాంకేతికత అందుకోలేని పాత ఫోన్లకు తన సపోర్ట్‌ను నిలిపివేస్తూ ఉంటుంది. కొత్త ఏడాదిలోనూ కొన్ని ఫోన్లకు వాట్సప్ సేవలు నిలిచిపోనున్నాయి. ఇప్పటికీ యూజర్లు ఆ ఫోన్లు వాడుతుంటే కొత్త ఫోన్లకు అప్‌గ్రేడ్ అవ్వాల్సి ఉంటుంది.దాదాపు 9-10 ఏళ్ల క్రితం తీసుకొచ్చిన ఆండ్రాయిడ్ కిట్‌క్యాట్ ఓఎస్‌తో పనిచేస్తున్న ఫోన్లకు జనవరి 1 నుంచి వాట్సప్ తన సేవలను నిలిపివేయనుంది. ఈ మధ్యకాలంలో సైబర్ నేరగాళు వాట్సప్ వేదికగానూ మోసాలకు పాల్పడుతున్న వేళ.. పాత ఫోన్లలో వాట్సప్ వాడకం శ్రేయస్కరం కాదు. ఈ క్రమంలోనే ఆయా ఫోన్లకు వాట్సప్ తన సపోర్ట్ నిలిపివేయనుంది. ఐఓఎస్ 15.1, అంతకంటే పాత వెర్షన్లు వాడుతున్న ఐఫోన్లకూ తన సపోర్ట్ నిలిపివేస్తున్నట్లు వాట్సప్ తెలిపింది. ఒకవేళ ఎవరైనా ఇప్పటికీ పాత ఐఫోన్ 5ఎస్, ఐఫోన్ 6, ఐఫోన్ 6 ప్లస్ ఫోన్లు వాడుతుంటే వారు కూడా కొత్త ఫోన్లకు అప్‌గ్రేడ్ అవ్వాల్సి ఉంటుంది. ఐఫోన్ యూజర్లకు మే 5 వరకు గడువు ఉంది.వాట్సప్ సేవలు నిలిచిపోనున్న ఆండ్రాయిడ్ ఫోన్లు ఇవే..శాంసంగ్ గెలాక్సీ ఎస్3, మోటో జీ, హెచ్‌టీసీ వన్ఎక్స్, హెచ్‌టీసీ వన్ ఎక్స్‌ం, హెచ్‌టీసీ డిజైర్ 500, హెచ్‌టీసీ డిజైర్ 601, శాంసంగ్ గెలాక్సీ నోట్2, శాంసంగ్ గెలాక్సీ ఎస్4 మినీ, మోటో రేజర్ హెచ్‌డీ, మోటో ఈ 2014, ఎల్‌జీ ఆప్టిమస్ జీ, ఎల్‌జీ నెక్సస్ 4, ఎల్‌జీ జీ2 మినీ, ఎల్‌జీ ఎల్ 90, సోనీ ఎక్స్‌పీరియా జడ్, సోనీ ఎక్స్‌పీరియా ఎస్పీ, సోనీ ఎక్స్‌పీరియా టీ, సోనీ ఎక్స్‌పీరియా వి తదితర ఫోన్లు ఉన్నాయి. దాదాపు పదేళ్ల క్రితం వచ్చిన ఈ ఫోన్లు ఇప్పటికీ వాడుతుండడం అరుదు. ఒకవేళ ఎవరైనా వాడుతుంటే మాత్రం వాట్సప్ సేవల కోసం కొత్త ఏడాదిలో కొత్త ఫోన్‌కు మారాల్సిందే!

# బిజెపి 'ఆరోప్ పత్ర్ 'పై విరుచుకుపడిన కేజ్రీవాల్



ప్రజా గొంతుక డెస్క్ బిజెపి విడుదల చేసిన 'ఆరోప్ పత్ర్'పై సోమవారం ఆప్ పార్టీ కన్వీనర్ కేజ్రీవాల్ విరుచుకుపడ్డారు. ఎన్నికల్లో పోటీ చేసేందుకు బిజెపికి ఎటువంటి అజెండా లేదని, అందుకే ఆరోప్ ప్రత పేరుతో తనపై ఆరోపణలు గుప్పిస్తోందని విమర్శించారు.విద్యుత్, నీరు, మహిళల ప్రయాణం, రోడ్లతో పాటు ఢిల్లీ ప్రజల అభివృద్ధి కోసం ఆప్ ప్రభుత్వం చాలా కృషి చేసిందని అన్నారు. ఢిల్లీలో శాంతి భద్రతలు కుప్పకూలినా.. చార్జిషీట్ దాఖలు చేయడం లేదా తనపై ఆరోపణలు గుప్పించడం మాత్రమే బిజెపికి ముఖ్యమని మండిపడ్డారు. ఐదేళ్లలో ఢిల్లీ ప్రజల కోసం ఏం చేశారో చెప్పాలని బిజెపిని నిలదీశారు. ఆ పార్టీకి అజెండా లేదని, ముఖ్యమంత్రి అభ్యర్థి ఎవరో ప్రకటించాలని బిజెపికి సవాలు విసిరారు.ఆప్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పిస్తూ బిజెపి సోమవారం 'ఆరోప్ పత్ర్'ను విడుదల చేసిన సంగతి తెలిసిందే. యమునా నది తీవ్రంగా కలుషితమైందని, ఢిల్లీలో వాయు కాలుష్యం 500 దాటిందని బిజెపి ఆరోపించింది.2020 అసెంబ్లీ ఎన్నికల్లో 70 సీట్లకు గాను ఆప్ 62 స్థానాలను కైవసం చేసుకోగా, బిజెపి 8 స్థానాలకు పరిమితమైంది. ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు వచ్చే ఏడాది ప్రారంభంలో నిర్వహించే అవకాశం ఉంది.

# 'తగ్గేదేలే అంటావా.. నా ముందుకు రా కడిగి పారేస్తా'..





ప్రజా గొంతుక డెస్క్ ప్రస్తుతం రెండు తెలుగు రాష్ట్రాల్లో సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటన దుమారం రేపుతున్న సంగతి తెలిసిందే. అయితే ఇటీవల అసెంబ్లీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ అల్లు అర్జున్ నిర్లక్ష్యం వల్లే ఓ మహిళ ప్రాణం పోయిందని చెప్పడం మరింత హాట్ టాపిక్‌గా మారింది.దీంతో వెంటనే అల్లు అర్జున్ ప్రెస్ మీట్ పెట్టాడు. అయితే బన్నీ చెప్పిన సమాధానాలకి, థియేటర్ దగ్గర అతను చేసిన దానికి పొంతన లేదని పలు వీడియోలు వైరల్ చేస్తూ బన్నీకి వ్యతిరేకంగా పోస్టులు పెడుతున్నారు. ఈ క్రమంలో గతంలో ప్రముఖ ప్రవచనకర్త గరికపాటి నరసింహారావు చేసిన కామెంట్స్ నెట్టింట దుమారం రేపుతున్నాయి.ఆయన మాట్లాడుతూ.. 'తగ్గేదేలే అంటావా..! రేపు ఓ పిల్లవాడు ఎవరినైనా కొట్టి తగ్గేదేలే అంటాడు. దానికి ఎవరు బాధ్యులు..? తగ్గేదేలే అని ఒక హరిశ్చంద్రుడు లాంటి వారు అనాలి. అంతేగాని ఒక స్మగ్లర్ అనడమేంటి..? దీనివల్ల సమాజంలో నేరాలు పెరిగిపోతాయి. ఆ హీరోని, డైరెక్టర్‌ని నా ముందుకు రమ్మను కడిగి పారేస్తాను' అంటూ పుష్ప-2 మూవీపై గరికపాటి మండిపడ్డారు. ప్రస్తుతం ఈ వీడియో సోషల్ మీడియాలో తెగ హల్‌చల్ చేస్తోంది.

# టాలెంట్ ఉంటే చాలు ఉద్యోగం: కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి

ప్రజా గొంతుక డెస్క్ రికమెండేషన్లకు తలొగ్గకుండా ప్రతిభ కలిగిన వారికే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు ఇస్తున్నామని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి అన్నారు. దేశ వ్యాప్తంగా 71వేల మందికి నియామక పత్రాలు అందజేస్తున్నామని చెప్పారు.చాంద్రాయణగుట్ట సీఆర్పీఎఫ్ గ్రూప్ సెంటర్ లో రోజ్ గార్ మేళా కార్యక్రమాన్ని కిషన్ రెడ్డి ప్రారంభించారు. పూర్తి పారదర్శక విధానంలో ఉద్యోగాలు కల్పిస్తున్నామని, దళారుల మాట విని మోసపోవద్దని సూచించారు. కేంద్ర ఉద్యోగాలకు ఎంపికైన 526 మందికి ఆయన నియామక పత్రాలు అందజేశారు.నియామక పత్రాలు అందజేసిన సందర్భంగా మాట్లాడిన కిషన్ రెడ్డి.. ఇప్పటివరకు 10 రోజ్ గారి మేళాలు పూర్తయ్యాయని, ఇది 11వ మేళా అని చెప్పారు. ఈ కార్యక్రమంతో సుమారుగా 10లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు భర్తీ చేశామన్నారు. ప్రతి నెల ఉద్యోగ నియామకాలు జరగాలని, ఖాళీలు ఉండొద్దని ప్రధాని ఆదేశాలు ఇచ్చారని చెప్పారు. గతంలో ఉద్యోగ నియామకాల్లో అవినీతి జరిగేదని, కానీ ఇప్పుడు మాత్రం పూర్తి పారదర్శకంగా నియామకాలు జరుగుతున్నాయని కిషన్ రెడ్డి అన్నారు.



# పి.వి విగ్రహానికి పూలమాల వేసి నివాళు లర్పించిన నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 23 నర్సంపేట



దివంగత నేత, స్థిత ప్రజ్ఞుడు, బహుభాషాకోవిధుడు, నూతన ఆర్థిక విధానాల రూపశిల్పి పూర్వ ప్రధాని స్వర్గీయ శ్రీ. పి.వి నరసింహారావు 20వ వర్ధంతి సందర్భంగా దేశానికి వారు చేసిన సేవలను స్మరిస్తూ, పి.వి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించిన నర్సంపేట మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూమన నర్సంపేట నియోజకవర్గ%శీ% లక్నేపెల్లి గ్రామం లో పుట్టిన బిడ్డగా భారత దేశాన్ని పరిపాలించడం తో పాటూ మన ప్రాంతాన్ని దేశ స్థాయిలో పరిచయం చేసిన పీవీ కీర్తి ఎప్పటికీ చిరస్మరణీయంభారతదేశ మాజీ ప్రధాని, మన తెలంగాణా ప్రజలు గర్వించదగ్గ మహనీయుడు, బహుభాషాకోవిదుడు పీవీ నరసింహారావు తనదైన ఆర్థిక సంస్కరణలతో జాతి ఉన్నతికి బాటలు వేసిన తీరు, రాజకీయాల్లో ఎంత ఎదిగినా ఒదిగి ఉండే ఆయన తత్వం, పాత్రికేయం, సాహిత్య పరిజ్ఞానం ఇలా భిన్న రంగాలపై తనదైన ముద్రవేసిన పీవీ నరసింహారావు జీవితం, వారు చూపిన తెగువ.. నేటి తెలంగాణ యువతకు స్ఫూర్తిదాయకం.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మాజీ ఎంపీపీ మాజీ జెడ్పిటిసి మాజీ సర్పంచ్ గ్రామ పార్టీ అధ్యక్షులు క్లస్టర్ బాధ్యులు మండల నాయకులు పివి ట్రస్ట్ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు

# పీవీ నరసింహారావు వర్ధంతి కి నివాళులు అర్పించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

ప్రజా గొంతుక న్యూస్/ స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి





దివంగత మాజీ ప్రధాని పీవీ వర్ధంతి సందర్భంగా హన్మకొండ జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్ రెడ్డి, కె.ఆర్ నాగరాజు, వరంగల్ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ తో కలసి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పీవీ చిత్రపటానికి పూల మాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జేఎన్ఎస్ గ్రౌండ్స్ వద్ద పి.వి. విగ్రహానికి నివాళులు అర్పించారు.అనంతరం మీడియాతో ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ నూతన సంస్కరణలతో దేశ ఆర్థిక వ్యవస్థను గాడిన పెట్టిన ఆద్యుడు పివీ నరసింహారావు అని ఎంపీ డా.కడియం కావ్య అన్నారు. పీవీ నరసింహారావు అపర చాణక్యుడు, బహుభాషా కోవిదుడు, బహుముఖ ప్రజ్ఞాశాలి అని ఎంపీ కొనియాడారు. మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావు కు ఇటీవల భారతరత్న అవార్డు దక్కిందన్నారు. విద్యావ్యవస్థ సహా అనేక సామాజిక మార్పులకు కృషి చేశారని, భూ సంస్కరణలు అమలు చేసిన వ్యక్తి పీవీ అన్నారు. పీవీ కీర్తిని పెంచేలా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఎంపీ అన్నారు ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజా ప్రతినిధులు,సీనియర్ కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కబ్జా దారుల నుండి ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

సిపిఐ వరంగల్ జిల్లా సహాయ కార్యదర్శి షేక్ బాష్ మియా ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



ఈరోజు సీపీఐ వరంగల్ జిల్లా సహాయకార్యదర్శి షేక్ బాష్ మియా మాట్లాడుతూ ఖిలా వరంగల్ మండలం ఉర్సు శివారు సర్వేనెంబర్ 354 355 లో గల ప్రభుత్వ భూమిని కొందరు భూ కబ్జాదారులు,రియల్ ఎస్టేట్ వ్యాపారులు ప్రభుత్వ భూములను ఆక్రమించి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్కున్నా,వారిపైన చర్యలు తీసుకోని ప్రభుత్వ వేంటనే భూమిని పరిరక్షించాలని అన్నారు ఇట్టి భూములో పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లను కట్టివ్వాలని 60 గజాల నివాస స్థలం కోసం పోరాడుతున్న పేదలపై ప్రతాపం చూపిస్తున్నారని అన్నారు. పేదలకు ఇండ్ల స్థలాలు ఇస్తామని చెప్పిన హామీని నెరవేర్చక పోవడంతో పాటు ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవుతున్నందునే పేదలు తమకు ఇండ్ల స్థలాల కోసం సిపిఐ ఆద్వర్యంలో భూ పోరాటాలు నిర్వహిస్తున్నారని అన్నారు. ప్రభుత్వం జీవో 58 ప్రకారం పేదలకు ఇండ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఇండ్ల స్థలాల పంపిణీ జరిగే వరకూ పేదలకు సిపిఐ అండగా వుంటుందని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఖిలా వరంగల్ మండల కార్యదర్శి దండు లక్ష్మణ్ జిల్లా కార్యవర్గ సభ్యులు గన్నారపు రమేష్ సంగీ ఏలేందర్ మండల సహాయ కార్యదర్శులు ఓర్సు రాజు తాళ్లపల్లి జాన్ పాల్ జిల్లా సమితి సభ్యులు యండి అక్బర్ పాషా దామెర కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



భారత కమ్యూనిస్టు పార్టీ మార్క్సిస్టు సిపిఎం చౌటుప్పల్ మున్సిపల్ కమిటీ మండల కమిటీ ఆధ్వర్యంలో బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినటువంటి కేంద్ర మంత్రి అమిత్ షా దిష్టిబొమ్మను సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తగులు పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా బూరుగు కృష్ణారెడ్డి శ్రీనివాస్ చారి గోశిక కరుణాకర్ రాగిరి కృష్ణయ్య మాట్లాడుతూ స్వాతంత్రానికి పూర్వం మనుధర్మ శాస్త్రం నుంచి పరిపాలించినటువంటి పరిపాలనను అంతం అందించే విధంగా బడుగు బలహీన వర్గాలు అందరికీ రాజకీయ ఫలాలను విద్యా వైద్యం అన్ని రంగాలలో అందే విధంగా మన భారత రాజ్యాంగాన్ని నిర్మించినటువంటి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పై కేంద్రమంత్రి అమిత్ షా కించపరిచేటట్టు మాట్లాడడం అమానుషమని అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం అమిత్ షాపై సస్పెండ్ చేసి కేసు నమోదు చేయాలని అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల నాయకులు బత్తుల దాసు బోయ యాదయ్య తూర్పునురి మల్లేశా భావనల పెల్లి స్వామి బాతరాజు దశరథ చికూరి ఈ దయ సప్పిడి శ్రీనివాసరెడ్డి తడక మోహన్ చింతకింది పాండు చిరంజీవి బత్తుల రమేష్ ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షుడు తిగుల్లా శ్రీనివాస్ నరేష్ స్వామి ఆదిమూలం నందీశ్వర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

# కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా వెంటనే రాజీనామా చేయాలి

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 23( ప్రజా గొంతుక )



కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ కుత్బుల్లాపూర్ నియోజకవర్గం బాచుపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ ద్వారా నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి కొలన్ హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ.... అంబేద్కర్‌ను కించపరిచేలా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన అమిత్ షా చేసిన వ్యాఖ్యలను కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ తరపున తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించబోదన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మతోన్మాద మంత్రికి బుద్ధి ప్రసాదించాలని వారు ఎద్దేవా చేశారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు.వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆల్ ఇండియా దళిత సేన అధ్యక్షులు డా. అవిజె జేమ్స్,డీసీసీ ఉపాధ్యక్షులు దమ్ముని శ్రవణ్ కుమార్ ముదిరాజ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు కోలన్ శ్రీనివాస్ రెడ్డి,గడ్డం రాజేందర్ రెడ్డి, కోలన్ రాజశేఖర్ రెడ్డి, 129 డివిజన్ మాజీ కార్పొరేటర్ పాల క్రిష్ణ, బహదూరుపల్లి మాజీ సర్పంచ్ మైసిగారి శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు బేకు శ్రీనివాస్, సోమన్నగారి శ్రీధర్ రెడ్డి, గణేష్, పండరి రావు, ఎండి లాయక్, సంతోష్ ముదిరాజ్, ఇరుగు రాధాక్రిష్ణ ,జెస్సీ పాల్, ప్రేమ్ సాగర్, శ్రీశైలం యాదవ్, పుల్లెం రాజు, సంపంగి వెంకటేష్, షఫీ, భాస్కర్ రెడ్డి, రాజు చారి, పద్మ రావు, శ్రీనివాస్ గుప్తా, సురేందర్ రెడ్డి, అజయ్, గఫ్ఫార్, రవీందర్ నాయక్, అజిమ్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రవ్యాప్తంగా జరిగే ఆశ వర్కర్ల బస్సు జాతరను జయప్రదం చేయండి

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:నాగార్జున సాగర్ నియోజక వర్గం: డిసెంబర్:23



ఫిబ్రవరిలో జరిగే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలలో ఆశా వర్కర్లకు రాష్ట్ర ప్రభుత్వం రూ 18,000/ లు ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని పీఫ్, ఈ ఎస్ ఐ, ఉద్యోగ భద్రత కల్పించాలని కోరుతూ రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 15 నుండి 31తేది వరకు నిర్వహించే రాష్ట్ర బస్సు జాతరను జయప్రదం చేయాలని నిడమనూరు మండల కేంద్రంలో సోమవారం నాడు పోస్టర్ ఆవిష్కరించి కేవీపీయస్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీను సిఐటియు మండల కన్వీనర్ కోమాండ్ల గురువయ్య ఆశా వర్కర్స్ యూనియన్ మండల అధ్యక్షురాలు బారెడ్డి అనూష మాట్లాడుతూ ఎన్నికల ముందు రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం బిఆర్ఎస్ ప్రభుత్వం ఆశాల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని,ఆశాల వేతనాలు పెంచడంతోపాటు ఉద్యోగ భద్రత కల్పిస్తామని కనీస వేతనం 18,000 రూపాయలు పెంచుతామని కాంగ్రెస్ తన ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టి ఆశాల ఓట్లతో అధికారంలోకి వచ్చిన తర్వాత ఆశల సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందనిఆశాల సమస్యలు పరిష్కరించాలని సి ఐ టి యుసంఘం నాయకత్వం లో ఆరోగ్యశాఖ మంత్రి, రాష్ట్ర ఉన్నాతా అధికారులకు ,ఎమ్మెల్యేలకు, మంత్రులకు, అనేకసార్లు వినతి పత్రాలు ఇచ్చిన సమస్యలు పరిష్కరించలేదని అన్నారు,యన్ హెచ్ ఎం స్కీం లో భాగంగా గత 19 సంవత్సరాల నుండి రాష్ట్రంలో ఆశ వర్కర్లు పనిచేస్తున్నారు, వీరంతా బడుగు బలహీన వర్గాలకు చెందిన మహిళలు, రాత్రనకా పగలనకా ఉదయం నుండి రాత్రి వరకు నిరంతరం ప్రజల ఆరోగ్య సేవలు అందిస్తూ డెలివరీల సందర్భంగా రెండు మూడు రోజులు కుటుంబాన్ని వదిలి హాస్పిటల్ వద్ద కలిసి వస్తుందని ,రాష్ట్ర ప్రభుత్వ ఆశాలను ఎట్టి చేయించుకుంటుందని, పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు పెంచాలని, కేంద్రంలో బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 45వ ఐ ఎల్ సి సిఫారసులు మాత్రం అమలు చేయలేదని దీనివల్ల తెలంగాణలతోపాటు దేశవ్యాప్తంగా 10 లక్షల మంది ఆశలు నష్టపోతున్నారని, కరోనాకాలంలో ఆశల శ్రమను గుర్తించి డబ్ల్యూహెచ్ఏ గ్లోబల్ లీడర్స్ అని ఆశాలకు అవార్డును ప్రకటించింది, కానీ మన కేంద్ర ప్రభుత్వం నేటికీ ఆశల శ్రమను గుర్తించడానికి సిద్ధపడట్లేదు పైగా ఏనౌచ్యం స్కీంకు బడ్జెట్ ను తగ్గిస్తుంది, కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్ కోడ్లను తెచ్చి సంగం పెట్టుకునే హక్కు సమ్మె చేసే హక్కు లేకుండా చేసి కార్మిక హక్కులను కాలరాస్తుందని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్నాయని వీటికి వ్యతిరేకంగా నిర్వహించే ఆశ వర్కర్ల బస్సు జాతకం జయప్రదం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు తోటపల్లి బాల నారాయణ, మమత, మహేశ్వరి, షాహిన్ , సునీత జ్యోతి విజయలక్ష్మి, సలోమిలి తదితరులు పాల్గొన్నారు

# ఆశ వర్కర్స్ కు 18000 వేతనం కోసం అసెంబ్లీ లో చర్చించాలని వాల్ పోస్టర్ విడుదల

మేడ్చల్ జిల్లా డిసెంబర్ 23 ( ప్రజా గొంతుక )




సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ ఆధ్వర్యంలో బాలానగర్ మండలం ఎమ్మార్వో కార్యాలయం దగ్గర రాష్ట్ర వ్యాప్తంగా ఆశ వర్కర్స్ ల సమస్యలు పరిష్కరించాలని నడుస్తున్న బస్ జాతా పోస్టర్ లను విడుదల చేసిన ఆశ వర్కర్స్. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ తో పాటు ఆశ వర్కర్స్ యూనియన్ నాయకురాలు అనిత, సబియా లు మాట్లాడుతూ ఆశ వర్కర్స్ కీ కనీస వేతనాలు18000రూపాయిలు ఇవ్వాలని అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి పక్షంలో ఉన్నప్పుడు ఆశ వర్కర్స్ కీ 26000రూ. ఇస్తాం అని హామీ ఇచ్చారని,హామీని పరిష్కరించాలని కాంగ్రెస్ ప్రభుత్వం నీ డిమాండ్ చేసారు. అసెంబ్లీ సమావేశాలలో ఆశ వర్కర్స్ లను సమస్యలకు జీతాల పెంపు కోసం కనీసం18000రూ ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఆశ వర్కర్స్ బస్ జాతను జయప్రదం చేయాలని ఆశా కార్యకర్తలకు ఫిక్స్ డు వేతనం 18000 గా నిర్ణయించి అమలు చేయాలని, పిఎఫ్, ఈయస్ఐ,ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ సౌకర్యం కల్పించాలని తదితర డిమాండ్లతో బస్సు జాతాను నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఆరోగ్య తెలంగాణ గా మార్చడం కోసం క్షేత్రస్థాయిలో విస్తృత సేవలు అందిస్తున్న ఆశా కార్యకర్తలను విస్మరిస్తే సహించేది లేదని అన్నారు అదేవిధంగా కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం కీ బడ్జెట్ కేటాయించాలి అని అన్నారు. ఆశ వర్కర్స్ ల శ్రమను దోచుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కరోనా లాంటి సమయంలో ప్రాణాలను పణంగా పెట్టి దేశాన్ని కాపాడిన ఆశా వర్కర్లకు కనీస వేతన 18 ఇవ్వకపోవడం బాధాకరమని అన్నారు కేంద్ర ప్రభుత్వం ఎన్ హెచ్ ఎం కి ఎక్కువ బడ్జెట్ కేటాయించాలని డిమాండ్ చేశారు. డిసెంబర్ 31 న చలో ఇంద్ర పార్క్ బస్ జాతా ముగింపు సభ ను జయప్రదం చెయ్యాలని అన్నారు. ఈ కార్యక్రమంలో అనిత,సబియా,మంజుల,లలిత,సోమలతల, మారుత, అఫ్రీన్,రుక్మిణి, లక్ష్మీ, రేణుక, భాగ్యలక్ష్మి, రావళి, దీప్తి, నజీమా తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాలలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే

ప్రజా గొంతుక డిసెంబర్ 23 అశ్వరావుపేట నియోజకవర్గం ప్రతినిధి



ములకలపల్లి మండలం ముకమామిడి పంచాయతీలో ఎర్రప్పగుంపు గ్రామములో ఇందిరమ్మ ఇళ్ల సర్వే ముమ్మరంగా నిర్వహించడం జరిగింది.ఇందిరమ్మ ఇళ్ల సర్వే లో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల కమిటీ సభ్యులు తాటి వీరభద్రం మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు సర్వే సిబ్బంది తో పాల్గొని అర్హులైన వారిని గుర్తిస్తూ కాంగ్రెస్ పార్టీ అమలు చేసిన ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని వివరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో సి ఆర్ పి సిబ్బంది సిహెచ్ రమాదేవి,సి సి నరసింహారావు గ్రామ పంచాయితీ సెక్రటరీ దోమల అరుణ్ కుమార్,ముఖమామిడి మాజీ ఎంపీటీసీ తాటి తులసి,అనంతుల సత్యనారాయణ,కోండ్రు ప్రసాద్ ఆదివాసి సీనియర్ నాయకులు కుంజా రాజులు మరియు పంచాయితీ సిబ్బంది కోండ్రు శ్రీను గ్రామస్తులు పాల్గొన్నారు.



## టిఎస్ టియుఎఫ్ రాష్ట్ర విద్యా వైజ్ఞానిక మహాసభలను విజయవంతం చేయాలి

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

డిసెంబర్ 28 29 30 న జరిగే టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర విద్య వైజ్ఞానిక ఆరవ మహాసభల పోస్టర్ను ఆవిష్కరిస్తున్న చౌటుప్పల్ మండల అధ్యక్షులు కంబాలపల్లి శ్రీను వాయిస్ ఆఫ్ తెలంగాణ కన్వీనర్ వీ నరేష్ మండల ఆడిట్ కమిటీ కన్వీనర్ ఎండి ఖాజ జిల్లా మహా సభ ప్రతినిధి వి.మట్టయ్య నల్లగొండలో జరిగే రాష్ట్ర మహాసభలకు హాజరుకావాలని జెడ్ పి హెచ్ ఎస్ కొయ్యలగూడెం ప్రధానోపాధ్యాయులకు మరియు ఉపాధ్యాయ బృందానికి ఆహ్వానం పలకడం జరిగింది.






## రైతులు బాగుంటేనే దేశం బాగుంటదన్న రామరాజు

గజ్వేల్ డిసెంబర్ 23 ( ప్రజా గొంతుక )

అంతర్జాతీయ రైతు దినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళవారం నాడు సబ్బుబిళ్ల మీద రైతు చిత్రాన్ని చిత్రించారు సిద్దిపేట జిల్లా గజ్వేల్ కు చెందిన శ్రీరామకోటి భక్త సమాజం అధ్యక్షులు రామకోటి రామరాజు.ఈ సందర్భంగా మాట్లాడుతూ లోకాన్ని నడిపించే ప్రత్యక్ష ధైవము రైతన్న అన్నారు. దేశంలో స్వార్ధం లేని మనిషిని అంటే రైతన్ననే, దేశానికి అన్నం పెడుతున్న రైతన్న కృషి మాటలో చెప్పలేనిది అన్నారు.

## పార్టీ కోసం కష్టపడి పని చేసే ప్రతి కార్యకర్తకు మంచి పదవులు వస్తాయి

/ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మునుగోడు నియోజకవర్గ ఎమ్మెల్యే

ప్రజా గొంతుక న్యూస్/ చౌటుప్పల్



ఇటీవల జరిగిన యువజన కాంగ్రెస్ ఎన్నికలలో చౌటుప్పల్ మండల ఉపాధ్యక్షుడిగా గట్టు సాయిసుందర్ ముదిరాజ్ ఎన్నికైన సందర్భంగా మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వారికి కృతజ్ఞతలు చెప్పడం జరిగిందని గట్టు సాయి సుందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మాట్లాడుతూ యువజన కాంగ్రెస్ ను బలోపేతానికి కృషి చేయాలని అలాగే కాంగ్రెస్ పార్టీలో కష్ట పడి పనిచేసే ప్రతి కార్యకర్తకు సముచిత స్థానం ఉంటుందని,పార్టీ వారిని గుర్తించి భవిష్యత్ లో మంచి పదవులు పొందే అవకాశం ఉన్నదని, రానున్న స్థానిక ఎన్నికలలో కీలకంగా పనిచేయాలని అన్నారు.

## మూడు నెలలుగా గ్రామపంచాయతీ కార్మికులకు అందని వేతనాలు.



సిఐటియు జిల్లా కార్యదర్శి ఏ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీఓ కో వినతి పత్రం.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 23:

మెదక్ జిల్లా. శివంపేట మండల గ్రామపంచాయతీ కార్మికులు మండల ఎంపీఓ తిరుపతి రెడ్డికి జిల్లా సిఐటియు కార్యదర్శి ఏ మహేందర్ రెడ్డి ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేయడం జరిగింది. నెలాఖరు కావస్తున్న మూడు నెలల నుంచి గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు పెండింగ్లో ఉన్నాయి. కార్మికుల సమస్యల సమస్యలు పరిష్కరించాలని వినికి పత్రం ఇవ్వడం జరిగింది. డిసెంబర్ 27, 28 టోకెన్ సమ్మెకు వెళ్తున్న సందర్భంగా గ్రామపంచాయతీ కార్మికులు ఎంపీఓ కు వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

## భక్తుల సౌకర్యార్థం సీసీ రోడ్ నిర్మాణం

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్,డిసెంబర్ 23:

మెదక్ జిల్లా. శివంపేట మండలం, సికిందల్లాపూర్ లక్ష్మీ నరసింహ స్వామి ఆలయం కొండపై భక్తుల సౌకర్యార్థం సీసీ రోడ్డు నిర్మాణ పనులు సోమవారం చేపట్టారు. లక్ష్మీ నరసింహ స్వామి ఆలయానికి వచ్చే భక్తుల సౌకర్యార్థం దాతల సహకారంతో ఆలయ కార్య నిర్వహణ అధికారి శశిధర్ సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పూజారి ధనంజయ శర్మ, ఆలయ సిబ్బంది,భక్తులు పాల్గొన్నారు.




## పిల్లలమర్రి శాంతమ్మ కుటుంబాన్ని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్

చౌటుప్పల పట్టణ కేంద్రంలోని బంగారుగడ్డ వాస్తవ్యులుపిల్లలమర్రి శాంతమ్మ(85) పరమపదించినారు. మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు వారి నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగినది.ఈ కార్యక్రమంలో అన్నుభాయ్, శాదిఖాన చైర్మన్ కరీం ఎండి ఖలీల్, చిలువేరు శ్రీశైలం, మైలారం రాఘవేంద్ర, బడుగు జంగయ్య, వీరమల్ల యాదయ్య,ఎండి జమీర్, చిలువేరు కృష్ణ పాల్గొన్నారు.

## మేఘన్నా అభయహస్తం మృత్తిని కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక చేయూత

ప్రజా గొంతుక పెబ్బేరు తేదీ:23/12/2024



పెబ్బేరు మున్సిపాలిటీలోని2 వ వార్డులో శ్రీ వేముల బాలస్వామి నేడు అనారోగ్యం చేత ఆకాలమరణం. చెందగా ఇట్టి విషయం స్థానిక నాయకులు గౌరవ ఎమ్మెల్యే శ్రీ మేఘారెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా మానవత్వ దృక్పథంతో స్పందించిన ఎమ్మెల్యే దహన నమస్కారాల నిమిత్తం. రూ5000/- వేల రూపాయలు, పంపించారు. ఇట్టి ఆర్థిక సాయాన్ని మృత్తిని ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు అక్కి శ్రీనివాస్ గౌడు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎద్దుల విజయ వర్ధన్ రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్, 2 వ. వార్డ్ కౌన్సిలర్ శ్రీమతి అక్కమ్మ, సీనియర్ నాయకులు బుర్ర మోని రాముల యాదవ్, ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్తాయి స్థాయి నెట్ బాల్ పోటీలకు- టైం స్కూల్ విద్యార్థిని ఎంపిక

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి:షేక్ షాకీర్ హాలియా: డిసెంబర్:23

26,27,28,29 తేదీలలో చ్ఛట్టిసగార్ రాష్టంలో కోర్బ జిల్లాలో జరగబోయే జాతీయ స్థాయినెట్ బాల్ పోటీలకు తెలంగాణ జెట్టు నుండి టైం స్కూల్ లో 8వ తరగతి చదువుతున్న సముక్త ఎంపిక కావటం జరిగింది. రాష్ట్ర స్థాయిలో నవంబర్ నెలలో 8,9,10 తేదీలలో ఆదిలాబాద్ జిల్లా నిర్మల్ లో జరిగిన పోటీలలో ఉత్తమ ప్రతిభ కనబరిచ్చినందుకు గాను జాతీయస్తాయిలో ఎంపిక కావటం జరిగింది ఈ ఎంపిక పట్ల పాఠశాల డైరెక్టర్స్ నులక రవీందర్ రెడ్డి, మంద నరేందర్ రెడ్డి, కత్తి కోటిరెడ్డి, పి.ఈ.టీ లు విద్యార్థిని అభినందించటం జరిగింది






## అశ్వారావుపేట మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారె

ప్రజా గొంతుక డిసెంబర్ 23 అశ్వరావుపేట నియోజకవర్గ ప్రతినిధి

అశ్వారావుపేట మండలంలో ఎమ్మెల్యే జారె ఆదినారాయణ విస్తృతంగా పర్యటించి అశ్వారావుపేట అనంతారం,రామన్నగూడెం గ్రామాలలో ఇటీవల ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా మంజూరైన చెక్కులను లబ్ధిదారులకు అందించి వారి యోగక్షేమాలు తెలుసుకున్నారు.అనంతారం గ్రామస్తులతో సమావేశం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ అందించే ప్రభుత్వ పథకాలును వివరించారు.మండల కేంద్రంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన శీమకుర్తి రామలింగం గారి చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి కుటుంబసభ్యులను పరామర్శించిన అనంతరం ఊట్లపల్లి గ్రామంలో పాత్రికేయులు కొర్రి వెంకటేశ్వరావు గారి నాన్నగారు అకస్మాత్తుగా మరణించిగా వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢసానుభూతి తెలిపారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు,కార్యకర్తలు,అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి టీచర్ల సమయపాలన పాటించాలి.



శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 23 :

మెదక్ జిల్లా. మండల కేంద్రంలో అంగన్వాడీ టీచర్లు సమస్పాలన పాటించాలని సిడిపివో హేమ భార్గవి తెలిపారు. శివంపేట మండల పరిధిలో రైతు వేదికలో సోమవారం నర్సాపూర్ నియోజకవర్గానికి ప్రాజెక్టుకు సంబంధించిన ఆరు మండలాల అంగన్వాడీ టీచర్లకు ప్రాజెక్టు స్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా భార్గవి మాట్లాడుతూ పిల్లలకు పూర్వపాదముక విద్యను అందించాలని సూచించారు. గర్భిణీలు బాలింతలు చిన్నారులకు మీనో ప్రకారం నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. పిల్లలు తల్లుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. అంగన్వాడి కేంద్రంతో పాటు పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. వీళ్ళ పట్ల నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవని అంగన్వాడి టీచర్లను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ ప్రాజెక్టు సూపర్వైజర్ మరియు జిల్లా కోఆప్షన్ అభియాన్ కోఆర్డినేటర్ మరియు అంగన్వాడి టీచర్లు పాల్గొన్నారు.

## మహేశ్వరం మెడల్ స్కూల్లో గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయులు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 23 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ స్కూల్ మహేశ్వరంలో గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల మ్యాథ్స్ ప్రాజెక్టులు,నమూనాలు పాఠశాలలో ప్రదర్శించడం జరిగింది.అలాగే విద్యార్థులకు వివిధ రకాల క్విజ్ పోటీలు,మ్యాథ్స్ రంగోలి మరియు రూబ్రిక్స్ క్యూబ్ పోటీలను నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈ.గోపి మాట్లాడుతూ గణిత శాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ భవిష్యత్తులో గణిత శాస్త్రం ద్వారా ఉద్యోగ అవకాశాల గురుంచి తెలియజేసి విద్యార్థులకు మార్గదర్శకం చేశారు.పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు వాసవి ది గ్లోబల్ స్కూల్ (అమీర్ పేట్ గ్రామం) ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేయడం జరిగింది.అలాగే వాసవి స్కూల్ యాజమాన్యం జి.శ్యామ్ సుందర్ రెడ్డి,చిటికెల ప్రవీణ్ మరియు ఏ.మహేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాలకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వత్సల కుమారి,నాగకళ,సురయ బేగం,పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.



# అమిత్ షా దిష్టిబొమ్మ దగ్ధం చేసిన ప్రజాసంఘాల నాయకులు

కేంద్ర హోంమంత్రి అమిత్ షాను భర్తరఫ్ చేయాలి ప్రజాసంఘాల డిమాండ్
వలిగొండ డిసెంబర్ 23 ప్రజా గొంతుక ప్రతినిధి



రాజ్యసభలో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ను అవమానపరిచిన కేంద్ర హోం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు క్షమాపణ చెప్పాలని,హోం మంత్రి 'అమిత్ షా'ను మంత్రి వర్గం నుండి వెంటనే బర్తరఫ్ చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి సిర్పంగి స్వామి,సీఐటీయూ జిల్లా కమిటి సభ్యులు పైళ్ల గణపతి రెడ్డి లు డిమాండ్ చేశారు. సోమవారం రోజున ప్రజా సంఘాల మండల కమిటీల ఆధ్వర్యంలో వలిగొండ మండల కేంద్రంలో అంబేద్కర్ చిత్రపటాలను ప్రదర్శిస్తూ అమిత్ షా అంబేద్కర్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై ప్రమాణం చేసి, రాజ్యాంగం ప్రకారం గా జరిగిన ఎన్నికలలో గెలిచి, రాజ్యాంగంపై ప్రమాణం చేసి మంత్రి పదవిని చేపట్టి రాజ్యాంగ నిర్మాత అయిన అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేయడం అమిత్ షా అహంకారానికి నిదర్శనం అవుతుందని, ఇది మతోన్మాద ధోరణికి, మనువాద ధోరణికి నిదర్శనమన్నారు. ఇలాంటి వ్యక్తి మంత్రి పదవికి అనర్హుడు అవుతాడని, అందుకని అమిత్ షాను మంత్రి పదవికి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేసారుఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు మొగిలిపాక గోపాల్,మెరుగు వెంకటేశం,వాకిటి వెంకటరెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు దొడ్డి బిక్షపతి,కొండే కిష్టయ్య,%ూఖీ×% జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు,%ఛ్ఖీ×% జిల్లా కమిటి సభ్యులు ద్యానబోయిన యాదగిరి,చేనేత కార్మిక సంఘం జిల్లా నాయకులు గర్దాసు నరసింహ, గీత కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు పలుసం స్వామి, కెవిపిఎస్ మండల నాయకులు వేముల లక్ష్మయ్య,ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు మైసొల్ల నరేందర్,నాయకులు సాయి వరుణ్ వేముల శివమణి బొడ్డు సాయి తదితరులు పాల్గొన్నారు

# ప్రజావాణి సమస్య లపై అధికారులు ద్రుష్టి పెట్టాలి. జిల్లా కలెక్టర్. ఆశీష్. సంఘ్వాన్.







ప్రజాగొంతుక. కామారెడ్డి. ప్రతినిధి. కరుణాకర్. 23.12.24.

ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిశీలించి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ అధికారులకు సూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించారు. భూముల సమస్యలు, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు మంజూరు తదితర సమస్యలపై జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రజావాణి లో వచ్చిన అర్జీలను ఆయా శాఖాధికారులు సాధ్యా సాధ్యాలను పరిశీలించి చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ రోజు (84) అర్జీలు ప్రజావాణిలో రావడం జరిగాయని తెలిపారు. అర్జీ దారు దరఖాస్తు పై తీసుకున్న చర్యల గురించి దరఖాస్తు దారునికి తెలియపరచాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల సర్వే పనులను వేగవంతం చేయాలని, ఎంపీడీఓ లు సూపర్ చెక్ చేయాలని తెలిపారు. కామారెడ్డి మున్సిపల్ ప్రాంతంలో సర్వే పనులు మందకొడిగా సాగుతున్నాయని, సర్వే ను వేగవంతం చేయాలని, దోమకొండ మండలంలో కూడా సర్వే వేగంగా నిర్వహించాలని అన్నారు . క్షేత్ర స్థాయిలో సర్వేయర్స్ విధులు నిర్వహించాలని అన్నారు. అనంతరం జిల్లా పరిశ్రమల శాఖ ద్వారా జిల్లా ఇండస్ట్రియల్ ప్రమోషన్ కమిటీ లో కలెక్టర్ మాట్లాడుతూ, టీ ప్రైడ్ క్రింద షెడ్యూల్ కులాల నలుగురికీ రు. 11,99,333/- లు, ఏడుగురు షెడ్యూల్ తెగల వారికి రూ. 21,58,351/- లు , ఒక ఫిజికల్లి హండిక్యాప్డ్ నకు రు. 3,31,211/- లు పెట్టుబడి రాయితీ మంజూరుకు ఆమోదించనైనదని తెలిపారు.ఈ ప్రజావాణిలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, ఆర్డీఓ రంగనాథ్ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.







# రైతుల దినోత్సవం సందర్భంగా రైతులను సన్మానించిన సూర్యం చౌహాన్.

రైతు లేనిదే రాజ్యం లేదు - రైతు దేశానికి వెన్నుముక. రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన నర్సాపూర్ నియోజకవర్గ గిరిజన అధ్యక్షులు సూర్యం చోహాన్. శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 23 :



భారతదేశ వ్యాప్తంగా రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ రైతు లేనిదే రాజ్యం లేదు. రైతన్న పండిస్తున్న పంటలన్నిటికీ ముఖ్య అతిథి రైతన్న మాత్రమే. సోమవారం రోజున రైతు దినోత్సవ సందర్భంగా గిరిజన సంక్షేమ సంఘం మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షులు సూర్యం చౌహాన్ రైతుల దగ్గరికి పోయి వారి భావోగాలు విని వారు చేపడుతున్నటువంటి కష్టాలను చూసి ఈ భారతదేశంలో మనకు చేతికి ఉన్న ఐదు వేళ్ళు నోట్లోకి పోవాలంటే దానికి ప్రధాన కారణం మన రైతన్నలు వారి కష్టాలను చూసి ఎమ్మెస్ చౌహాన్ గారు. వారిని రైతు దినోత్సవ సందర్భంగా వారికి శాలువాలతో సత్కారించడం జరిగింది. కరోనా మహమ్మారి సమయంలో అన్ని రంగాలు, వ్యవస్థలు స్తంభించినప్పటికీ రైతాంగ వ్యవస్థ పనిచేయడం జరిగింది. రైతులు సమ్మె చేయడం ప్రారంభిస్తే ప్రపంచం దివాళి తీస్తుందని అన్నారు. ఏ ప్రభుత్వం అయినా రైతులను రాజుగా చూడాలని సూర్యం జోహార్ అన్నారు. పార్టీలకు అతీతంగా రైతుల కోసం ప్రతి ఒక్క రాజకీయ నాయకులు గాని పార్టీలు గాని తమ వంతు కృషిగా పని చేయాలని పిలుపునిచ్చారు. రైతుల సంక్షేమం కోసం, ప్రభుత్వానికి సలహాలు సూచనలు ఇవ్వాలని పిలుపునిచ్చారు.మెదక్ జిల్లా శివంపేట మండలానికి చెందిన విక్కీ తండా గ్రామ పంచాయితీ నాను తాండ రైతు నినావత్ బాల్ సింగ్ గారికి మరియు ధనావత్. తాఉర్య, రైతు కమ్లి, సాలి రామ్, రూప్ సింగ్ తదితరులకు గిరిజన సంక్షేమ సంఘం నర్సాపూర్ నియోజకవర్గ అధ్యక్షుడు సూర్యం చౌహాన్ శాలువాలతో సత్కరించడం జరిగింది.

# రైస్ మిల్లు మహిళా కార్మికుల వేతనాలు పెంచాలి, సిఐటియు జిల్లా కార్యదర్శిఎరవెల్లి ముత్యంరావు.

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్





రైస్ మిల్లు లలో పనిచేస్తున్న మహిళా కార్మికుల వేతనాలు పెంచాలని, సోమవారం రోజున సుల్తానాబాద్ రైస్ మిల్స్ ఓనర్స్ అసోసియేషన్ నాయకులకు డిమాండ్ నోటీసును అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి ఎరవెల్లి ముత్యంరావు మాట్లాడుతూ, సుల్తానాబాద్ రైస్ మిల్స్ లలో పనిచేస్తున్న మహిళా కార్మికుల వేతన ఒప్పందం జరిగి 3 సంవత్సరాలు గడుస్తోందని, ఈ కాలంలో నిత్యవసర సరుకుల, వస్తువుల ధరలు విపరీతంగా పెరిగాయని,పెరిగిన ధరలకు అనుగుణంగా ప్రస్తుతం ఉన్న వేతనంపై రోజుకు 250 వేతన%శీ% పెంచాలని, భారదాన ఘట్టాలకు ప్రస్తుతం ఉన్న రేటు పై 20 రూపాయలు పెంచాలని, పీఎఫ్, ఈఎస్ఐ, ఇన్సూరెన్స్, సెలవులు, బోనస్ తదితర చట్టబద్ధ సౌకర్యాలు కల్పించాలని, మహిళా కార్మికులకు ప్రత్యేక వాష్ రూమ్స్ పని స్థలాల్లో ఏర్పాటు చేయాలని, వాషింగ్ అలవెన్సు ఇవ్వాలని, సంవత్సరానికి రెండు జతల బట్టలు ఇవ్వాలని తదితర డిమాండ్స్ తో కూడిన వినతి పత్రాన్ని రైస్ మిల్లు ఓనర్స్ అసోసియేషన్ నాయకత్వానికి అందజేసిన పత్రంలో పలు అంశాలుపేర్కొన్నారు, ఈ డిమాండ్ నోటీస్ పై త్వరలోనే యూనియన్ నాయకత్వంతో చర్చలు జరిపి ఆమోదయోగ్యమైన ఒప్పందం చేసుకుందామని యజమానులు స్పందించారని అన్నారు. కావున రాబోయే రోజుల్లో సమస్యల పరిష్కారంకోసం జరిగే కృషిలో రైస్ మిల్లు లో పనిచేస్తున్న మహిళా కార్మికులందరూ పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు సుల్తానాబాద్ మండల కన్వీనర్ తాండ్ర అంజయ్య, గుమస్తాల సంఘం అధ్యక్షులు మాతంగి రాజమల్లు, రైస్ మిల్ మహిళ కార్మికుల యూనియన్ అధ్యక్షులు గున్నాల అన్నపూర్ణ కార్యదర్శి. తోడిచెర్ల స్వరూప. న్యాతరి లక్ష్మి. వెంకటమ్మ. శోభ. రమ. సునీత. ఈశ్వరమ్మ. లచ్చమ్మ. పద్మ. ఐలమ్మ. లత,మంగ ,నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు

# పొలం బాట పట్టిన ఆల్ఫోర్స్ విద్యార్థులు,ఘనంగా జాతీయ రైతు దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్/ సుల్తానాబాద్





వ్యవసాయదారిత దేశంలో వెన్నుముకగా నిలుస్తున్న దేశ రైతుల ఆత్మగౌరవాన్ని పెంచాల్సిన అవసరం ఉందని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత వి. నరేందర్ రెడ్డి అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా సోమవారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాల విద్యార్థులు పొలం బాట పట్టారు. ఈ సందర్భంగా ఆల్ఫోర్స్ అధినేత నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు తగిన గిట్టుబాటు లేక రైతులు ఎంతో మనోవేదనతో ఉంటున్నారని వారు ఆర్థికంగా ఎదగలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వాలు వ్యవసాయ రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తూ రైతులకు ఏ కష్టం లేకుండా చూసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. మనం నిత్యం తినే ధాన్యాన్ని రైతులు ఎలా పండిస్తున్నారని తెలిపేందుకే ఆల్ఫోర్స్ విద్యార్థులను నేరుగా పంట పొలాల వద్దకు తీసుకెళ్లి వారి పడుతున్న కష్టాన్ని ప్రత్యక్షంగా చూపించడానికి ఈ కార్యక్రమం నిర్వహించామని,రైతులు చేసే పనితీరును విద్యార్థులతో కలిసి నాట్లు వేయడం ఎరువు చల్లడం వంటివి చేసి విద్యార్థులు సంతోషాన్ని వ్యక్తం చేశారని అన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలపై విద్యార్థులు ప్రదర్శించిన నాటిక పలువురిని కంటతడి పెట్టించింది. అంతకుముందు పొలం వద్ద కేక్ కట్ చేసి మహిళ రైతులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ , అధ్యాపక బృందం, రైతులు బండ మాధవి, రేణుక, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీతేజ్ హెల్త్ బులిటెన్

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి/భద్రాద్రి కొత్తగూడెం జిల్లా



పుష్ప-2 ప్రీమియర్ షో సందర్భంగా సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటనలో తీవ్రంగా గాయపడి కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న శ్రీతేజ్ ఆరోగ్య పరిస్థితిపై వైద్యులు శనివారం రాత్రి తాజాగా హెల్త్ బులిటెన్ విడుదల చేశారు.శ్రీతేజ్ ఆరోగ్యం నిలకడగా ఉందని వైద్యులు తెలిపారు.వెంటిలేటర్ సాయం లేకుండా శ్రీతేజ్ శ్వాస తీసుకుంటున్నట్లు వెల్లడించారు.అయితే, బాలుడికి అప్పుడప్పుడు జ్వరం వస్తోందని.. శుక్రవారంతో పోల్చితే నేడు శ్రీతేజ్ ఆరోగ్యం మెరుగుపడినట్లు కిమ్స్ వైద్యులు తెలిపారు. ఫీడింగ్ కూడా తీసుకుంటున్నాడని చెప్పారు. కాగా, శ్రీతేజ్ కళ్లు తెరిచాడని.. అయితే ఎవరినీ గుర్తు పట్టడం లేదని శుక్రవారం వైద్యులు తెలిపిన విషయం తెలిసిందే.మరోవైపు, శ్రీతేజ్ వైద్య ఖర్చులను రాష్ట్ర ప్రభుత్వం భరిస్తుందని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి ప్రకటించారు. అసెంబ్లీలో సంధ్య థియేటర్ ఘటనపై చర్చ జరిగిన అనంతరం మంత్రి కోమటిరెడ్డి అసెంబ్లీ నుంచి నేరుగా కిమ్స్ ఆస్పత్రికి వెళ్లి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. బాలుడి ఆరోగ్య పరిస్థితిపై ఆరా తీశారు. కాగా, మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి.. వ్యక్తిగతంగా ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబానికి రూ. 25 లక్షల సాయం ప్రకటించారు.

# విద్యార్థులు రాజకీయాల్లోకి రావాలి..

పెండింగ్ ఫీజు బకాయాలను విడుదల చేయకపోతే ప్రత్యక్ష కార్యాచరణ ప్రకటిస్తాం..టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమంలో మాట్లాడుతున్న టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు పర్లపల్లి రవీందర్..

ప్రజాగొంతుక. కామారెడ్డి ప్రతినిధి. 23.12.24.కరుణాకర్.



కామారెడ్డి జిల్లా కేంద్రంలో జహీరాబాద్ పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ కార్యకర్తలకు 2024-26 సంవత్సరాలకు సంబంధించిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు పర్లపల్లి రవీందర్ మాట్లాడుతూ యువత రాజకీయాల్లోకి వచ్చినప్పుడే అవినీతి రహిత రాజకీయ వ్యవస్థలు ఏర్పడడం జరుగుతుందని,తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి కార్యక్రమాలను సమర్ధవంతంగా నిర్వహించిన ఘనత నారా చంద్రబాబు నాయుడుకే దక్కిందని అన్నారు.విజన్ 2020 పేరుతో అన్ని రంగాలలో సాంకేతిక పరిజ్ఞానాన్ని ఆనాడే అందజేసి విద్యారంగంలో పారిశ్రామిక రంగంలో సాఫ్ట్ వేర్ ఎగుమతులలో తెలంగాణను దేశంలోనే అగ్రస్థానంలో నిలిపిన ఘనత తెలుగుదేశం పార్టీకే దక్కిందని అన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో ప్రభుత్వ పాఠశాల బలోపేతానికై 10 డిఎస్సీ లను నిర్వహించి 1,50,000 ల మంది ఉపాధ్యాయులను నియమించిన ఘనత టిడిపికే దక్కిందన్నారు.టిడిపి సభ్యత నమోదును గ్రామ గ్రామానికి తీసుకువెళ్లాలని 100 రూపాయల సభ్యత్వాన్ని రెండు సంవత్సరాల కోసం నిర్ణయించడం జరిగిందని,సభ్యత్వం తీసుకున్న వారందరికీ ఐదు లక్షల ప్రమాద బీమా సదుపాయాన్ని కూడా పార్టీ అందజేస్తుందని అన్నారు.ఈ సమావేశంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బాలు మాట్లాడుతూ విద్యారంగ సమస్యల సాధన కోసం టిఎన్ఎస్ఎఫ్ నిరంతర పోరాటం చేస్తుందని తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ఫీజు బకాయలను వెంటనే చెల్లించాలని అన్నారు,టిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన విద్యా వ్యతిరేక విధానాల వల్ల ఈ రోజు కళాశాలలో చదువుతున్న విద్యార్థులు అధ్యాపకులు యాజమాన్యాలు తీవ్రమైన ఇబ్బందులకు గురి కావడం జరుగుతుందని,మూడు సంవత్సరాల ఫీజు బకాయలను చెల్లించకపోవడంతో అధ్యాపకులకు వేతనాలు ఇచ్చే పరిస్థితి కూడా రాష్ట్రంలో లేదన్నారు,రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క ఫీజు బకాయిలను విడుదల చేస్తానని చెప్పడం జరిగిందని ఇప్పటివరకు ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేయలేదని అన్నారు,ఫీజు బకాయాలను చెల్లించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర నాయకులు డీజే శివగౌడ్,మోతే రాజిరెడ్డి,సవీందర్ చౌహన్,చౌట గణేష్,మురళి,జహీరాబాద్ పార్లమెంట్ టిఎన్ఎస్ఎఫ్ ఇంచార్జ్ అంజల్ రెడ్డి,సతీష్,రాజు,సందీప్ లు పాల్గొనడం జరిగింది.

# సింగరేణి ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 23/ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా (రుద్రంపూర్)



కొత్తగూడెం ఏరియా ఉదయం 09.00 లకు జిఎం కార్యాలయ ఆవరణలో సింగరేణి పతాకాన్ని ఎగురవేసి ప్రారంభించారు , తదుపరి రుద్రంపూర్ మార్కెట్ ఏరియాలోని అమరవీరుల స్థూపం నుండి ప్రగతి వనం వరకు సింగరేణి రన్ నిర్వహించి, వనం నందు ఏర్పాటు చేయబడిన వివిధ రకములైన 8 స్టాల్స్ ను ప్రారంబించారు.సాయంత్రం 7.30 గంటలకు రుద్రంపూర్ ప్రగతివనం నందు నిర్వహించిన సింగరేణి దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిధిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు హాజరైనారు . ముందుగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం. షాలేం రాజు మరియు కొత్తగూడెం సేవ అధ్యక్షురాలు ఇతర అధికారులతో కలసి జ్యోతి ప్రజ్వలన చేసి సింగరేణి దినోత్సవ వేడుకలకను ప్రారంబించారు.ఈ సందర్భముగా తమ విధులలో అత్యంత ప్రతిభ కనబరిచిన శాలువా మరియు జ్ఞాపికలతో సత్కరించారు.తరువాత ఈ సింగరేణి దినోత్సవ వేడుకలలో వివిధ సంస్కృతిక కార్యక్రమాలు అయినటువంటి ఫోక్ డ్యాన్స్, మిమిక్రీ, మ్యాజిక్ షో మరియు డ్యాన్స్ ప్రోగ్రాం, సింగరేణి కళాకారులచే వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వీక్షకులను అలరించాయి. అనంతరం పోటీలలో గెలుపొందిన వారికి బహుమతి ప్రదానం జరిగింది.ఈ సందర్బంగా జిఎం ఎం. షాలేం రాజు మాట్లాడుతూ సింగరేణి దినోత్సవ వేడుకలను జరుపుకోవడం ఎంతో ఆనందదాయకంగా ఉన్నదని, సింగరేణి సంస్థ నూతన టెక్నాలజీ తో ముందుకు కొనసాగుతూ, నిర్దేశించిన ఉత్పత్తి లక్ష్యాలను సాధించడం జరుగుతుందన్నారు. ఇందుకు సహకరిస్తున్న అధికారులను, కార్మికులను, యూనియన్ నాయకులను, కాంట్రాక్ట్ కార్మికులను వారు అభినందించారు. 136 ఏళ్ల సింగరేణి చరిత్రలో ఎన్నో మైలురాళ్ళు సాధించడం జరిగింది. అదే విధంగా ఎన్నో సవాళ్ళను ఎదుర్కొని ఈ రోజు మన రాష్ట్రములో అతిపెద్ద ప్రభుత్వరంగ సంస్థగా, అంతే కాకుండా ఇతర ప్రభుత్వరంగ సంస్థలకు మార్గదర్శకంగా ఉండడం చాలా సంతోషకరం అని అన్నారు. ఈ సంస్థలో పని చేస్తున్న మనమందరము ఎంతో గర్వించదగ్గ విషయమన్నారు. కనుక సింగరేణి ఆవిర్భావ దినోత్సవం ఏంతో వైభవంగా జరుపుకోవడం మన కర్తవ్య%శీ%గా గుర్తించాలన్నారు. రక్షణతో ఈ ఆర్థిక సంవత్సరంనకు కొత్తగూడెం ఏరియాకు నిర్దేశించిన 149.5 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించాలని ఉద్బోధించినారు. ఈ ఆర్దిక సంవత్సరములో నేటి వరకు 95.40 (98% శాతం) లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తిని సాధించామని తెలియజేసినారు. అలాగే తదుపరి లక్ష్మైనటువంటి 54.1 లక్షల టన్నుల ఉత్పత్తిని 31.03.2024 నాటికి సాధించే దిశగా అందరూ కృషి చేయాలని తెలియచేసారు.ఈ కార్యక్రమములో కొత్తగూడెం ఏరియా జి.ఎం. తో పాటు కొత్తగూడెం ఏరియా కొత్తగూడెం ఏరియా ఏఐటియూసి అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రెటరీ జె. గట్టయ్య, ఐఎన్టియూసి వైస్ ప్రెసిడెంట్ ఎండి.రజాక్ అధికారుల సంఘం ప్రెసిడెంట్ ఎం.వి. నరసింహ రావు, సేవా అధ్యక్షురాలు శ్రీమతి. జి. మధుర వాణి షాలేం రాజు , ఎస్. ఓ. టు జి. ఎం. జి వి. కోటి రెడ్డి, ఏరియా ఇంజనేర్ కే. సూర్యనారాయణ రాజు, ఎ.జి.ఎం (సివిల్) సి. హెచ్. రామకృష్ణ, డి.జి.ఎం (పర్సనల్) బి. శివ కేశవ రావు,జి.కె. ఒ.సి. పి.ఓ. రమేశ్, ఏజెంట్ రవీందర్, ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం. వేంకటేశ్వర రావు, డి.జి.ఎం. (పర్సనల్) బి. శివ కేశవ రావు, ఎన్. యోహన్, తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు.

ప్రజా గొంతుక న్యూస్ డిసెంబర్ 23 /భద్రాద్రి కొత్తగూడెం జిల్లా

చుంచుపల్లి మండలం లోని ధన్బాద్ గ్రామ పంచాయతిలో ఉన్న సెయింట్ జోసెఫ్స్ ఉన్నత పాఠశాల నందు సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ వేడుకలకు ముఖ్యఅతిథిగా రెవరెండ్ ఫాదర్. బట్టు జయరాజ్,ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జార్జి రెడ్డి మరియు బ్రదర్ అభిలాష్ పాల్గొన్నారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు చిన్నపిల్లలు ఎల్కేజీ మరియు యూకేజీ తరగతులకు నిర్వహించిన క్రీడల్లో గెలుపొందిన విద్యార్థి విద్యార్థులకు ముఖ్య అతిథులు చేతులు మీదుగా బహుమతులు అందజేశారు. (ఎస్ ఓ ఏ సిహెచ్) హైదరాబాదులోని పంజాగుట్ట ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వృద్ధాశ్రమం కోసం సెయింట్ జోసెఫ్ స్కూల్ విద్యార్థుల నుంచి సేకరించిన మూడు లక్షల రూపాయలను యాజమాన్యం ఎస్ఓ ఏ సిహెచ్ అందుల సొసైటీ కి అందజేయడం జరిగింది ఈ ఆర్థిక సేకరణలో సహాయ సహకారాన్ని అందించిన విద్యార్థి విద్యార్థునుల తల్లిదండ్రులకు పాఠశాల యాజమాన్యం మరియు ఎస్ ఓ ఏ సి హెచ్ సొసైటీ కృతజ్ఞతలు తెలియజేశారు క్రిస్మస్ సందర్భంగా స్కూల్ ఆధ్వర్యంలో 200 బెడ్ షీట్స్ రోడ్డు పక్కన ఉన్న అనాధ వృద్ధులకు పంపిణీ చేస్తామని స్కూల్ ప్రిన్సిపాల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ బ్రదర్ రాజశేఖర్ రెడ్డి , వైస్ ప్రిన్సిపల్ బ్రదర్ జార్జి రెడ్డి మరియు బ్రదర్ అభిలాష్ , ఉపాధ్యాయులు మరియు విద్యార్థిని విద్యార్థుల పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

# వినియోగ విద్యపై అవగాహన పొందాలి శ్రవణ్ కుమార్

ప్రజా గొంతుక నెక్కొండ ప్రతినిధి



వరంగల్ జిల్లా నెక్కొండ మండలం వినియోగదారుల సదస్సుస్టూడెంట్ కన్స్యూమర్ క్లబ్ ఏర్పాటు పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు వినియోగ విద్య పై అవగాహన పెంచుకోవాలని కన్స్యూమర్స్ కౌన్సిల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బూర్గుపల్లి శ్రవణ్ కుమార్, జిల్లా వినియోగ సమాచార కేంద్రం (డిసిఐసి) అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ అన్నారు గౌతమీ విద్యానికేతన్ హై స్కూల్ లో సోమవారం జాతీయ వినియోగదారుల వారోత్సవాలను పురస్కరించుకొని వినియోగదారుల చైతన్య సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారుడిజిటల్ విధానము వర్చువల్ విచారణల ద్వారా వినియోగదారుల న్యాయ పాలన అనే అంశంపై డిసిఐసి ఆధ్వర్యంలో రూపొందించిన కరపత్రాన్ని కరస్పాండెంట్ అంతుల మురళీధర్, ప్రిన్సిపల్ అనంతుల కల్పన , విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం ఆవిష్కరించారు పాఠశాల ప్రిన్సిపల్ అనంతుల కల్పన అధ్యక్షతన జరిగిన సమావేశానికి కన్స్యూమర్స్ ఫోరం ప్రతినిధులు హాజరయ్యారుఈ సందర్భంగా పాఠశాలలో కరస్పాండెంట్ అనంతుల మురళీధర్ ఆధ్వర్యంలో స్టూడెంట్ కన్స్యూమర్ క్లబ్ ను లాంఛనంగా ప్రారంభించారు అనంతరం సీసీఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శ్రవణ్ కుమార్, మాట్లాడుతూ విద్యార్థులు చైతన్యవంతులైతే వారి తల్లిదండ్రులు సమాజంలోని ఇరుగుపొరుగు వారిని కూడా చైతన్య పరచడం సులభమన్నారు ప్రతి ఒక్కరు వినియోగదారుల హక్కులు, బాధ్యతలు తెలుసుకొని ముందుకు సాగాలన్నారు ఆకర్షనీయమైన ప్రకటనలు, ప్యాకింగ్ కవర్లు చూసి మోసపోవద్దని, వస్తువుల నాణ్యతను పరిశీలించి కొనుగోలు చేయాలన్నారు డి సి ఐ సి అధ్యక్షులు గిరగాని సుదర్శన్ గౌడ్ మాట్లాడుతూ కొనుగోలు సమయంలో విధిగా రసీదు పొందాలన్నారు వస్తువుల సేవలు నాణ్యత విషయంలో నష్టపోయిన సందర్భంలో రసీదు ఆధారంగా పరిహారం పొందడం సాధ్యమ వుతుందన్నారు విజిలెన్స్ కమిటీ మెంబర్ నాగెల్లి సారంగం మాట్లాడుతూ వినియోగదారుల రక్షణ కొరకు ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ కు నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు

# ఇచ్చిన హామీలు నెరవేర్చలేక ప్రజల్ని తప్పు తోవ పట్టిస్తున్న రేవంత్ సర్కార్

ఇంటి ఇంటికి నల్ల నీరు అందించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ రిజర్వాయర్లను పరిశీలించిన మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 23 చిక్కిరి శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్, మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిమితిలో నిర్మితమైన మూడు రిజర్వాయర్లను పరిశీలించిన మాజీ మంత్రివర్యులు మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఎమ్మెల్యే మాట్లాడుతూ మంచినీటి కష్టాలు తొలగించిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ అని తెలంగాణ రాష్ట్రంలోని అన్ని ఇళ్లకు మంచినీరు ఇచ్చేంతవరకు ఓటు అడగనని ఆనాడు మాట్లాడిన కేసీఆర్ ఇచ్చిన మాట నిలబెట్టుకుని ప్రతి ఇంటికి నల్ల నీరు అందించడం జరిగిందని గుర్తుచేసిన సబితా ఇంద్రారెడ్డి ఈరోజు రాష్ట్రంలో ఏం జరుగుతుంది అది ప్రజలే నిర్ణయించాలని ఎలాంటి అవగాహన లేకుండా ఏ రంగం పైన సరైన అవగాహన లేకుండా తెలంగాణ రాష్ట్రాన్ని హస్తవ్యస్తంగా చేస్తున్నారని సబితా ఇంద్రారెడ్డి తెలిపారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, నాయకులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు, కాలనీవాసులు మరియు టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పార్క్ సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ కమిషనర్ కు వినతి

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ప్రతినిధి:



హనుమకొండ బాల సముద్రంలోని ఏకశిలా పార్కులో అత్యవసరంగా పరిష్కరించవలసిన ప్రధాన సమస్యలు ఏకశిలా పార్కులో టాయిలెట్ కట్టించి కొంతకాలంగా మున్సిపల్ పరిధిలో మెయింటైన్ చేశారు.కానీ గత 2 సంవత్సరాల నుండి మూతపడి వుంది ఏకశిల పార్కుకు సుమారుగా 2000 మంది రోజువారీగా వాకర్స్ వస్తుంటారు లేకపోవడంతో వాకర్స్ అసౌకర్యంగా ఇబ్బందులకుగురవుతున్నారుఅదేవిధంగా పార్కులో వాకింగ్ ట్రాక్ పై కొన్ని పెద్ద చెట్లు ఎండిపోయి ఉన్నవి వర్షాలు గాలిదుమారాలకు కూలిపోయే ప్రమాదం ఉంది కాబట్టి వెంటనే వాటిని తొలగించాలని అదేవిధంగా పార్కులు గ్రీనర్ కి కొన్ని లక్షల ఖర్చు చేసి వివిధ రకాల మొక్కలు నాటించారు కానీ వాటికి నీళ్లు పోయకుండా ఉండడం వల్ల అవి ఎండిపోయే పరిస్థితి ఉంది కావున ఒక మాలిని ప్రత్యేక కార్మికున్ని కెటాయించాలని అదేవిధంగా పార్క్ కాంపౌండర్ వాళ్ళు బయటవైపు తూర్పు దిక్కు రోడ్డు ప్రక్కన మున్సిపల్ డస్ట్ ఉన్నందున వాటి దుర్వాసనతో వాకర్స్ ఇబ్బంది పడుతున్నారు పార్కులో అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా ఉండుటకై పార్కులోగా గదిని నిర్మించి వాచ్మెన్ ను నియమించాలని ఎక్కువమంది పరిశుద్ధ కార్మికులను నియమించాలనీ ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్ హన్మకొండ కమిటీ ఆధ్వర్యంలో ఈరోజు వరంగల్ మహా నగర పాలక సంస్థ కమిషనర్ కు వినతి పత్రం అందజేయడం జరిగింది.మున్సిపల్ కమిషనర్ స్పందిస్తూ ఏకశిలా పార్కులో సాధ్యం అంతవరకు వినతిలో ఇచ్చిన సమస్యలన్నీ పరిష్కారానికి కృషి చేస్తానని సంబంధిత అధికారి రాధారపు మేనక అసిస్టెంట్ ఇంజనీరింగ్ అధికారికి ఇందులో పేర్కొన్న సమస్యలను పరిష్కరించాలని కమిషనర్ సూచించినారు.ఈ కార్యక్రమంలో ఏకశిలా పార్క్ వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వంగ రాజిరెడ్డి, చీఫ్ అడ్వైజర్ పచ్చిమట్ల ఎల్లా గౌడ్, గౌరవ అధ్యక్షులు చాద దశరథరామిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పట్నాల సోమయ్య, పి.ఆర్.ఓ, వేల్పుల సారంగపాణి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నల్లబెల్లి సబ్ సెంటర్,వర్ధన్నపేట 1 సబ్ సెంటర్ ను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ డీ ఎం.అండ్ హెచ్.ఓ డాక్టర్.మోహన్ సింగ్

ప్రజా గొంతుక న్యూస్/వరంగల్ జిల్లా/ ప్రతినిధి:






నల్లబెల్లి సబ్ సెంటర్ వర్ధన్నపేట 1 సబ్ సెంటర్ ఈరోజు డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్.మోహన్ సింగ్ సోమవారం రోజున విజిట్ చేయడం జరిగినది. డాక్టర్ మోహన్ సింగ్ మాట్లాడుతూ జాతీయ ప్రోగ్రామ్స్ 100% సక్సెస్ చేయాలని అందరూ కలిసికట్టుగా పనిచేస్తే ప్రోగ్రామ్స్ సక్సెస్ అవుతుంది కావున అందరూ కలిసి పనిచేయాలని ఆదేశాలు ఇవ్వడం జరిగింది. డాక్టర్లు మరియు స్టాఫ్ అందరూ సమయ పాలన పాటించాలని, ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించాలని సమాజ ఆరోగ్య నిర్మాణానికి పాటుపడాలని తెలిపినారు, చలికాలంలో వేడి ఆహారం తీసుకోవలసిన , బయటికి వెళ్లేటప్పుడు స్వెటర్ కానీ ఉలన్ వస్తువులు ధరించి వెళ్లాలని చలి తీవ్రత బాగా వేస్తుందని తగు జాగ్రత్తల గురించి ప్రజలకు అవగాహన కార్యక్రమానికి నిర్వహించినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సౌమ్య , సురేష్ , కమల్, మౌనిక, హెల్త్ సూపర్వైజర్ లు, హెల్త్ అసిస్టెంట్ లు, ఏ.ఎన్.ఎం.లు , ఆశ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# నేషనల్ వీల్ చైర్ క్రికెట్ విజేత జట్టుకు శుభాకాంక్షలు తెలిపిన సబితా ఇంద్రారెడ్డి

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 23 చిక్కిరి శ్రీకాంత్



ఈ నెల 2 నుంచి 6 వరకు జరిగిన జాతీయస్థాయి ఉమాంగ్ గౌరవదీప్ నేషనల్ వీల్ చైర్ క్రికెట్ మధ్యప్రదేశ్ భోపాల్ లో జరిగిన ఈ టోర్నమెంట్లో తెలంగాణ, కేరళ, హర్యానా, చతిస్ గడ్ మధ్యప్రదేశ్ మరియు జమ్మూకాశ్మీర్ తదితర రాష్ట్రాలు పాల్గొన్న ఈ పోటీలో ఫైనల్లో జమ్మూ కాశ్మీర్ మీద తెలంగాణ జట్టు అద్భుతమైన ఆటతీరుతో ఈ సీరియస్ కి కెప్టెన్ గా వ్యవహరించిన రామకృష్ణ ఆధ్వర్యంలో విజయాన్ని సొంతం చేసుకుని ఛాంపియన్ గా జాతీయ స్థాయిలో నిలవడం యావత్ తెలంగాణ రాష్ట్రానికి గర్వకారణమని అన్నారు సబితా ఇంద్రారెడ్డి. తెలంగాణ జాతీయ వీల్ చైర్ క్రికెట్ జట్టు సభ్యులు కోటేశ్వర్, సురేష్, రవి, సమీయుద్దీన్, సమీర్, సాలయ్య, గుండ్య నాయక్, మల్లికార్జున్, నరేష్, రాము జె సురేష్ లను అభినందించారు మాజీ మంత్రి వ మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి

# లియాఫీ నాయకుల పరామర్శ

ప్రజా గొంతుక ప్రతినిధి :శాయంపేట డిసెంబర్ 23



హనుమకొండ జిల్లా శాయంపేట మండలానికి చెందిన రిటైర్డ్ టీచర్,ఎల్ఐసి సీఎం క్లబ్ మెంబర్ కోమటి వీరస్వామి ప్రథమ సంవత్సరిక కార్యక్రమం సోమవారం ఆయన స్వగృహంలో జరిగింది.ఈ కార్యక్రమానికి లియాఫీ పరకాల శాఖ అధ్యక్షులు బూర బాబు, గౌరవ అధ్యక్షులు ఆకుల రవీందర్, డివిజన్ ఉపాధ్యక్షులు దేశిని రాజేశం గౌడ్, బ్రాంచ్ కోశాధికారి ఏ. శ్రీనివాస్, సెక్రెటరీ పింగళి దేవేందర్ రెడ్డి, కుమారస్వామి, రాజేశ్వరరావు, లియాపి 2924/2000 బ్రాంచ్ అధ్యక్షులు వేముల కుమారస్వామి, జాయింట్ సెక్రెటరీ నామాల రమేష్, గ్రామ పెద్దలు బాసాని లక్ష్మీనారాయణ సందర్శించి ఆయన చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

# కొంపల్లి లో ట్రస్మా ప్రత్యేక ఆత్మీయ సమ్మేళనం

కుత్బుల్లాపూర్ డిసెంబర్ 23 ( ప్రజా గొంతుక )





ట్రస్మా ఆత్మీయ సమ్మేళనం హైదరాబాద్ లోని కొంపల్లి ఏ ఎం ఆర్ గార్డెన్ లో తేదీ ఆదివారం ట్రస్మా ఆత్మీయుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సమ్మేళనంలో 1600లకు పైగా ప్రాథమిక సభ్యులు 26జిల్లాల నుంచి హాజరయ్యారు.ఈ సమావేశంలో యాదగిరి శేఖర్ రావు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సభకు అధ్యక్షుడిగా ట్రస్మా వర్కింగ్ ప్రెసిడెంట్ అయిన శివరాత్రి యాదగిరి, స్టేట్ కన్వీనర్ గా ఉన్న ఐ వి రమణారావు,స్పోక్స్ పర్సన్ గా ఉన్న జై సింహ గౌడ్, ఫౌండర్ ప్రెసిడెంట్ గా ఉన్న వీరన్న రాష్ట్ర జిల్లాల నాయకులు పాల్గొన్నారు. ట్రస్మా సంఘంలో గత అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు హఠాత్తుగా రాజీనామా చేయడంతో ఏర్పడ్డ సంక్షోభం నుంచి ట్రస్మాను గట్టెక్కించేందుకు తక్షణ నిర్ణయాలు తీసుకునేందుకు ఈ జనరల్ మీటింగ్ నే జనరల్ బాడీ మీటింగ్ గా ఆమోదం తెలుపుటకై ఒక తీర్మానాన్ని ప్రవేశపెట్టి సభ్యులంతా ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించారు. సభ తీర్మానాలు: 1. అధ్యక్షులుగా శివరాత్రి యాదగిరి , ప్రధాన కార్యదర్శిగా ఐవి రమణ రావు, కోశాధికారిగా జై సింహ గౌడ్ లను ప్రతిపాదిస్తూ సభ ముందించిన తీర్మానానికి ఏకగ్రీవ మద్దతు లభించింది.2. జనవరి 8 2025న ప్రమాణ స్వీకారం నిర్వహించాలని సభ నిర్ణయించింది.3. గత అధ్యక్ష కార్యదర్శులు కోశాధికారులు రాజీనామా చేసిన తరువాత నియమించిన ఎలక్షన్ కమిషన్ కానీ, ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఎలక్షన్ షెడ్యూల్ కానీ చల్ల నేరవని వాటిని రద్దు చేసినట్లుగా భావించాలని, ట్రస్మా ట్రేడ్ మార్కును, లోగోను తక్షణమే రిజిస్టర్ కు చర్యలు తీసుకోవాలని సభ తీర్మానించింది. 4.సభ్యులు రాబోయే కరీంనగర్,మెదక్, ఆదిలాబాద్,నిజామాబాద్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో పోటీలో ఉన్న యాదగిరి శేఖర్ రావు అభ్యర్థిత్వానికి సంపూర్ణ మద్దతును సభ ప్రకటించింది.ఈ కార్యక్రమంలో మంచిర్యాల నుండి విష్ణువర్ధన్ రావు,ఖమ్మం అధ్యక్షులు కాంతారావు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు నాగరాజు,నిజాంబాద్ అధ్యక్షులు నిత్యానందం, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బీరప్ప,సిరిసిల్ల అధ్యక్షులు నాగుల శ్రీనివాస్, వనపర్తి అధ్యక్షులు జావిద్, నారాయణపేట అధ్యక్షులు సుదర్శన్ రెడ్డి, గద్వాల అధ్యక్షులు బాబు నాయుడు, మహబూబ్ నగర్ ప్రధాన కార్యదర్శి ఆయుబ్, నాగర్ కర్నూల్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి, వరంగల్ అధ్యక్షులు డాక్టర్ వీరాస్వామి, ఆసిఫాబాద్ అధ్యక్షులు కిషన్ రావు, జగిత్యాల అధ్యక్షులు మహాదేవ్, పెద్దపల్లి జనరల్ సెక్రెటరీ బుచ్చిరెడ్డి, సంగారెడ్డి అధ్యక్షులు లింగ గౌడ్,సిద్దిపేట మాజీ అధ్యక్షులు సుభాష్, ఆదిలాబాద్ ప్రధాన కార్యదర్శి పురుషోత్తం రెడ్డి రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కమిటీ, జిల్లా ఎగ్జిక్యూటివ్ కమిటీ సభ్యులు మరియు ప్రాథమిక సభ్యులు పాల్గొన్నారు. ప్రత్యేకించి బడ్జెట్ పాఠశాలల కరస్పాండెంట్ల సమస్యలపై ఉద్యమించాలని వారికి నాయకత్వం అందుబాటులో ఉండాలని సభ లో తీర్మానించారు.

# సమాజానికి పాస్టర్లు దిక్సూచి కావాలి: కేఎల్ఆర్

కులం, మతం కాదు– మనుషులంతా ఒక్కటే ఫ్రీ క్రిస్మస్ వేడుకలతో కిటకిటలాడిన తక్కుగూడ కార్యాలయం

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 23 చిక్కిరి శ్రీకాంత్



మంచి ఆలోచన, ధృక్పథం (పాజిటివ్) అందరిలో అలవాడినప్పుడే అనుకున్న లక్ష్యం, గమ్యం చేరే అవకాశం ఉంటుందని మాజీ ఎమ్మెల్యే, మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. సమాజాన్ని మంచిమార్గంలో నడిపించేందుకు పాస్టర్లు కృషి చేస్తున్నారని కేఎల్ఆర్ కొనియాడారు.కులం, మతం వ్యక్తిగతం.. అందరం మనుషులం కలిసి మెలిసి జీవించాలని పిలుపునిచ్చారు.క్రిస్టియన్ సంబరాల్లాగే... ముస్లిం, హిందూ పండుగలను తుక్కుగూడ ఇంటి ఆవరణ (కాంగ్రెస్ కార్యాలయం)లో జరుపుతానని హామీ ఇచ్చారు.మహేశ్వరం నియోజకవర్గానికి సేవ చేసేందుకు వచ్చాను. కాబట్టే ఓడినా ఐదేళ్లపాటు అందరికీ అందుబాటులో ఉండి సమస్యలు తీర్చుతానని కిచ్చెన్న తెలిపారు.రెసిడెన్సియల్ హాస్టల్స్ లో ఇప్పటికే లక్షమంది పిల్లలకు లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా ట్రైనింగ్ ఇచ్చామని గుర్తు చేశారు లక్ష్మారెడ్డి.గొప్ప కలలు కనాలి... వాటిని సాకారం చేసుకునే దిశగా ఆలోచన చేస్తే గొప్ప వ్యక్తులుగా తయారు అవుతారని చిన్నారులకు సూచించారు.క్రిస్మస్ వేడుకల అనంతరం అందరితో కలిసి విందు ఆరగించారు. చిన్నారులతో సరదాగా కాసేపు మాట్లాడిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి... క్రిస్మస్ వేడుకలకు వచ్చిన అతిథులతో ఫోటోలు దిగారు. అంతకు ముందు యువతీయువకులు ఆట– పాటలతో వేదికపై అలరించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం నిర్వాహకులు రఘుపతి, ఇజ్రాయిల్, సాయిల్, సమత, అరుణజ్యోతి సహా పాస్టర్లు, సేవకులు, కాంగ్రెస్ నాయకులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.మనమంతా ఒక్కటే – కులం, మతం లేదన్న కె ఎల్ ఆర్



# ప్రజావాణి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా పరిష్కరించాలి

జిల్లా కలెక్టర్ హనుమంత రావు భువనగిరి.డిసెంబర్ 24 ప్రజా గొంతుక ప్రతినిధి

వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీలను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు.సోమవారం నాడు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 55 అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండా ఎప్పటికప్పుడు పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 36,జిల్లా పంచాయితీ శాఖ 6, హౌసింగ్ 5, జిల్లా సంక్షేమ శాఖ 3, మున్సిపాలిటీ 2, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ 2, ఫుడ్ సేఫ్టీ 1 వచ్చాయి.అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లడుతూ స్టేట్ ప్రజావాణి లో మన జిల్లా కి సంబంధిచిన దరఖాస్తులను కూడా పూర్తి స్థాయి లో పరిశీలించి పరిష్కరించాలని కలెక్టర్ కోరారు.శాఖల వారీగా పూర్తి స్టాయి లో సమీక్ష లు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.అధికారులు ఇందిరమ్మ ఇళ్ల సర్వే పూర్తి స్థాయి లో ప్రత్యేక్య శ్రద్ధ తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, ముఖ్య కార్య నిర్వహణ అధికారి శోభ రాణి , జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి నాగి రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# తుమ్మలూరు గేటు నుండి మహేశ్వరం వరకు ఆర్.బి రోడ్డు పనులను పరిశీలించిన సబితా ఇంద్రారెడ్డి,

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 23 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం నియోజకవర్గం,మహేశ్వరం మండలంలో తుమ్మలూరు గేటు నుండి మహేశ్వరం వరకు ఆర్.%a%బి రోడ్డు పనులను గత ప్రభుత్వం ద్వారా సుమారు 14 కోట్ల రూపాయలు మంజూరు చేయించి ఎన్నికల కంటే ముందే రోడ్డు విస్తరణ పనులను ప్రతిష్ఠాత్మకంగా ప్రారంభించిన సబితా ఇంద్రారెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అనివార్యకారనాల వల్ల విస్తరణ పనులు పూర్తిగా అటకెక్కడంతో తుమ్మతురు గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నరని తెలిసి సబితా ఇంద్రారెడ్డి గరే చొరవతీసుకొని అధికారులను కాంట్రాక్టర్లను వత్తిడి చేయడంతో 8 నెలల్రక్రితం కొంత మేర దాదాపు 30% పనులు చెయ్యడం జరిగింది.సంవత్సరాలు గడుస్తున్నా మిగితా 70% పనులు ఇప్పటికి మొదలు పెట్టక పోవడంతో ఈరోజు రోడ్డు పనులను ఎంతవరకు జరిగింది పరిశీలించి ఆర్%a%.బి మరియు రోడ్డు కాంట్రాక్టర్లతో నిర్వహించిన సమీక్షలో త్వరగా పనులు పూర్తిచేయాలని గట్టిగా చెప్పారు,అలాగే రోడ్డు ఎత్తు పెరగడంతో మోహబ్బాత్ నగర్ కు వెళ్లే రోడ్డు ప్రమాదకరంగా మారిందని అక్కడ 60 ఫీట్ల దూరంనుండి ర్యాంపు తీసుకోవాలని సూచించారు మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గము శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డి ..సానుకూలంగా స్పందించిన ఆర్.%a%బి మరియు కాంట్రాక్టర్లు వారంలో పనులు మొదలు పెడతామని త్వరగా పూర్తి చేయడానికి ప్రయత్నిస్తామన్నారు ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలూరు స్కూల్లో ఆకస్మికంగా తనిఖీలు చేసిన మాజీ మంత్రి సబితా ఇంద్ర రెడ్డి

విద్యార్థి విద్యార్థినులను సమస్యలు అడిగి తెలుసుకున్న మాజీ మంత్రి ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 23 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం మండలం తుమ్మలూరులో స్కూలులో ఆకస్మిక తనిఖీ నిర్వహించిన సబితా ఇంద్రారెడ్డి .విద్యార్థిని విద్యార్థులకు అందిస్తున్న మద్యాన్న బోజనాలను పరిశీలించారు,ఈరోజు భోజనంలో కేవలం గుడ్డు,సాంబారుతో సరిపెట్టారు"కర్రీ అందించలేదు".అంగన్వాడీ కేంద్రంలో పిల్లకు అందించే భోజనంలో గుడ్డు ఇవ్వకపోవడాన్ని గమనించి సబితా ఇంద్రారెడ్డి నిర్వాహకులను నిలదీయగా మాకు గవర్నమెంట్ ద్వారా సప్లై లేకపోవడంతో గత 15 రోజులుగా గుడ్డు అందించడం లేదని చెప్పారు."మేనులో ఉన్న పదార్థాలు అందించడం లేదు"అని అడగగా బిల్లులు సకాలంలో అందడం లేదని అన్నారు..కాంగ్రెస్ ప్రభుత్వానికి గొప్పలు చెప్పుకోవడంలో ఉన్న శ్రద్ధ హామీలు నెరవేర్చడంలో లేదని ఎద్దేవా చెందారు, మధ్యన భోజన నిర్వాహకులకు సమస్యలు ఏమైనా ఉంటే మా దృష్టికి తెస్తే అసంబ్లీలో కొట్లాడతామని మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు పి.సబితా ఇంద్రారెడ్డిఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, బి.ఆర్.స్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# చిలకనగర్ డివిజన్లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు

ప్రజా గొంతుక/చిలకనగర్ 23 డిసెంబర్ 2024.



చిలకనగర్ డివిజన్లో క్రైస్తవ సహవాస సమాజం ఆధ్వర్యంలో సాయంత్రం క్రిస్మస్ సెలబ్రేషన్స్ ఘనంగా జరిగాయి పాస్టర్ జేమ్స్ రాజ్ పీటర్ పాల్ ఆధ్వర్యంలో జరిగిన క్రిస్మస్ వేడుకలకు ఉప్పల్ కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మందమల్ల పరమేశ్వర్ రెడ్డి గారు ముఖ్యఅతిథిగా పాల్గొని అందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి గారు మాట్లాడుతూ మీ అందరికీ ఈ సంవత్సరం కంటే అద్భుతమైన జీవితం ప్రసాదించాలని ఆ ప్రభువును కోరుకుంటున్నాను అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమం లో మారపాక నాగయ్య, పల్నాటి డేవిడ్, ఇసాక్,కిరణ్, పాస్టర్ వెంకటేష్ ,ఫ్యాన్సీస్ పంతులమ్మ, సాయిలు పాల్గొన్నారు . ఇంకా చిలకనగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిఅకిటి ఆగం రెడ్డి, అమరేశ్వరి శైలజ శ్రీరామ్, గండికోట గణేష్, రాధాకృష్ణ శ్రావణ్ సంఘం సభ్యులు పాల్గొనడం జరిగింది



# లెనిన్ నగర్ ఫంక్షన్ హాల్ పనుల్ని త్వరితగతిన పూర్తి చేయాలి సబితా ఇంద్రారెడ్డి

కమ్యూనిటీ హాల్ పనుల్ని పరిశీలించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి
ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 23 చిక్కిరి.శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ లెనిన్ నగర్ లో నిరుపేదల కోసం నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ పనుల్ని పర్యవేక్షించిన బిమాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి లెనిన్ నగర్ లో నిర్మిస్తున్న ఫంక్షన్ హాల్ నిరుపేదల కోసమని రెక్కాడితే డొక్కాడని వారు ఇక్కడ నివాసం ఉంటున్నారని ఏదైనా శుభకార్యాలు చేసుకోవడానికి ఉచితంగా ఈ యొక్క హాల్ను నిర్మిస్తున్నామని ఈ యొక్క హాల్ పనులు త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో ఉంచాలని అధికారుల్ని కాంట్రాక్టర్ని ఆదేశించిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ఈ కార్యక్రమంలో మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ జ్ఞానేశ్వర్ మరియు డిప్యూటీ మేయర్ విక్రం రెడ్డి మరియు కార్పొరేటర్లు, కోఆప్షన్ సభ్యులు అనుబంధ సంఘాల అధ్యక్షులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా హెచ్.ఏ.ల్ ఫౌండేషన్ డే

బాలానగర్ డిసెంబర్ 23 ( ప్రజా గొంతుక )



బాలానగర్ హెచ్.ఏ.ల్ ఫౌండేషన్ డే సందర్భంగా హెచ్.ఏ.ల్ సౌత్ గేట్ వద్ద నున్న హెచ్.ఏ.ల్ ఫౌండర్ సేత్ వాల్చంద్ హిరాచంద్ విగ్రహానికి రికగ్నైజడ్ హెచ్.ఏ డబ్యూ యూనియన్ అధ్యక్షులు వేంకటాద్రి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు అనంతరం వారు మాట్లాడుతూ 1940 సంవత్సరం లో హీరా చంద్ కంపెనీని స్థాపించి లక్షల మంది కార్మికులు పనిచేసే అవకాశం కల్పించారని నేడు హెచ్.ఏ.ల్ పరిశ్రమ మినీ నవరత్న, నవరత్న స్టేటస్ నుండి మహరత్న స్థాయికి ఎదిగిందని. డిఫెన్స్ ప్రభుత్వ రంగ సంస్థల్లో మొదటి మహరత్న సంస్థగా చరిత్ర సృష్టించింది అని. పరిశ్రమ స్థాపించి 75 సంవత్సరాలు పూర్తి అయ్యింది అని వారు తెలిపారు. ఈ కార్యక్రమం లో యూనియన్ ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ బాబు, హానరబుల్ ప్రెసిడెంట్ విజయప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్స్ కర్క నాగరాజు, అన్వర్,చంద్రావునాయక్, డిప్యూటీ ప్రధాన కార్యదర్శులు రాంచందర్, జోగారావు, బాబీ, పురుషోత్తం,ఉపాధ్యక్షులు కుతాడి కృష్ణ, ప్రభాకర్ రెడ్డి,లత,గ్. వి. ప్రవీణ్,సురేష్, సుధీర్, నాగరాజు, నాగార్జున,పోలేపల్లి శ్రీకాంత్,రమణ,నవీన్,అనిల్ రెడ్డి,శ్రీకాంత్,వెంకటేష్,జనార్దన్,రామారావు,సత్యనారాయణ, ఆంజనేయులు,శ్రీధర్,యశ్వంత్ తదితరులు పాల్గొన్నారు.



# భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా పోస్టర్స్ విడుదల చేసిన నాయకులు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 23 చిక్కిరి.శ్రీకాంత్

మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతాల ఉత్సవాలు పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జిల్లా కార్యదర్శి పాలమాకుల జంగయ్య, మహేశ్వరం నియోజకవర్గ కన్వీనర్ బి.దత్తు నాయక్, మహేశ్వర మండల కార్యదర్శి పల్నాటి యాదయ్య, సిపిఐ మండల సహాయ కార్యదర్శులు దేవేంద్ర గౌడ్, రమేష్ బ్రహ్మచారి సత్తయ్య, రామచంద్రయ్య, రాములు, టీ.చంద్రయ్య, ఐల యాదయ్య ముత్యాలు, రత్నమ్మ శ్యామల తదితరులు పాల్గొన్నారు

# గత సాంప్రదాయాన్ని ప్రభుత్వం కొనసాగించాలి

క్రైస్తవ సోదరుల ప్రేమ విందులో సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 23) సూర్యాపేట:



గత సాంప్రదాయాన్ని ప్రభుత్వం కొనసాగించాలని మార్పు ముందుకు తీసుకుపోతుందనుకుంటే వెనక్కు తీసుకుపోతుందని గత పదేళ్లుగా ప్రతి ఏడాది కేసీఆర్ క్రైస్తవ సోదరులకు ఇచ్చే వస్త్రాలు ఈ ఏడాది ఎగిరిపోయాయని వచ్చే ఏడాదైనా వస్త్రాలు రావాలని యేసును గట్టిగా ప్రార్థించాలని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ క్రిస్మస్ సంబరాల ప్రేమ విందు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ప్రభుత్వమే ప్రేమ విందు ఏర్పాటు చేస్తుందని అందులో భాగంగానే సూర్యాపేటలో నేడు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏసుప్రభు మంచివాడేనని అందరిని సమానంగా చూస్తాడని పూజారులు మారినప్పుడే సమస్యలు ఎదురవుతాయని ప్రస్తుతం క్రైస్తవ సోదరుల్లో ఆ లోటు కనిపిస్తుంది అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచానికే మార్గం చూపించాడని అందరిని సమానంగా చూసేందుకు అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించాడన్నారు. తెలంగాణ రాకముందు పండుగ చేసుకోవాలంటే కన్నబిడ్డలకు తల్లిదండ్రులకు అన్నం పెట్టలేని పరిస్థితి నుంచి బయటపడాలని కేసీఆర్ అన్ని మతాల పండుగలకు ఉచిత వస్త్రాలు అందజేసే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టి సర్వ మానవ సౌభ్రాతృత్వం అంటే ఇదని ప్రపంచానికి చూపించండన్నారు. వచ్చే ఏడాది అయినా వస్త్రాలు రావాలని కోరుకుందామన్నారు. సూర్యాపేటలో గతంలో మాదిరిగా మంచి పట్టణంగా అందరి పండుగలను ఒకరికి ఒకరు కలిసి జరుపుకునే సాంప్రదాయాన్ని కొనసాగించాలన్నారు. మళ్లీ వచ్చే ఏడాది క్రిస్మస్ వరకు ప్రతి ఒక్కరికి యేసు మంచి జీవితాన్ని ప్రసాదించాలని కోరుతూ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఆర్డిఓ వేణు మాధవ్, జిల్లా మైనార్టీ అధికారి జగదీష్, ఆయా మండలాల తహసిల్దార్లు, , పీస్ కమిటీ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్, ట్రెజరర్ వరికుప్పల మత్తయి, దైవ జనులు దానియేలు, గాబ్రియేలు, జలగం జేమ్స్, బాలాజీ నాయక్, పల్ల సజీవ, ఇరుగు సాంసోన్, లాజర్, రూబెన్, బాబూరావు, మార్కు, క్రిస్టోఫర్, అబ్రహం, తదితరులు ఉన్నారు.

# విద్యార్థులను విచక్షణ రహితంగా కొడుతున్న ఉపాధ్యాయుడు

గండగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పిల్లల తల్లిదండ్రుల ఆందోళన ఉపాధ్యాయుడిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు మరియు తుడుం దెబ్బ నాయకులు
ప్రజా గొంతుక డిసెంబర్ 23 అశ్వారావుపేట నియోజకవర్గం ప్రతినిధి



దమ్మపేట మండలం గండగులపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఉపాధ్యాయుడు తరచుగా పిల్లలను కొడుతున్నాడని పిల్లల తల్లిదండ్రులు అందరూ కలిసి తరగతి గదికి తాళాలు వేసి ఆందోళన చేశారు,గత రెండు రోజుల క్రితం పదోవ తరగతి చదువుతున్నా ఒక విద్యార్థి అయిన ఎదిరాజు రోహిత్ నీ కొట్టగా చెవులో నుంచి రక్తం కారి తీవ్ర ఇబ్బంది పడ్డాడని,వారం రోజుల క్రితం మరో విద్యార్థి అయిన లంకా దీక్షిత్ నీ కొట్టగా చెంపలు వాసినాయని,గత ఆరు నెలల నుంచి పాఠశాలలో ఇదే సంఘటనలు జరుగుతున్నాయని,ఎవరైతే పిల్లల పట్ల విచక్షణ రహితంగా ప్రవర్తిస్తున్నరో ఆ ఉపాధ్యాయుడిని ని విధుల నుంచి తొలగించాలని ఆందోళన చేపట్టారు,సంబధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు తల్లిదండ్రులు మరియు తుడుం దెబ్బ జిల్లా నాయకులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బందారు సూర్యనారాయణ,తంబళ్ల రవి,కారం వెంకటేష్,విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఫోర్త్ సిటీలో భూ నిర్వాసితులకు పట్టాలు ఇస్తాం: కేఎల్ఆర్

గ్రీన్ ఫార్మాసిటీలో స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు తుక్కుగూడ కార్యాలయంలో మీరా?న్ పేట రైతులతో కిచ్చెన్న భేటీ

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 23 చిక్కిరి శ్రీకాంత్



ఫార్మాసిటీలో భూములు కోల్పోతున్న రైతులకు న్యాయం చేస్తామని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ కుందుకూరు మండలం మీరా?న్ పేట గ్రామానికి చెందిన దాదాపు 100 మంది రైతులు... కెఎల్ఆర్ ను కలిశారు. 112 సర్వేనంబర్ లో 844 ఎకరాల భూమిని టిజిఐఐసి తీసుకుని 86 ఎకరాలకు ఇంకా పరిహారం ఇవ్వలేదని బాధితులు వాపోయారు. దీనిపై కిచ్చెన్నగారు మాట్లాడుతూ... అసైన్డ్ భూములు కోల్పోయిన బడుగు, బలహీన వర్గాలకు ప్లాట్ల సర్టిఫికేట్లు, నష్టపరిహారం ఇప్పిస్తామని భరోసా ఇచ్చారు. రెవెన్యూ అధికారులతో మాట్లాడి న్యాయపరమైన ఇబ్బందులు లేకుండా కర్షకులందరికీ పరిహారం, ప్లాట్లు వీలైనంత త్వరగా ఇప్పిస్తానని కేఎల్ఆర్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బొక్క జంగారెడ్డి, కృష్ణానాయక్, ఏనుగు జంగారెడ్డి, అందుగుల సత్యనారాయణ, కంబాలపల్లి మథన్ పాల్ రెడ్డి, దేరంగుల నర్సింహా, బోడ బాల్ రాజ్, పీ.శంకర్, జంగయ్య, డి.విష్ణు సహా పలువురు కాంగ్రెస్, రైతు నాయకులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రిని వెంటనే భర్తరఫ్ చేయాలి

సూర్యాపేట జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ ప్రజా గొంతుక న్యూస్ ,హుజూర్ నగర్



రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత షాను వెంటనే భర్తరఫ్ చేయాలని సూర్యాపేట జిల్లా మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ నేతలు డిమాండ్ చేశారు. కేంద్ర హెూంశాఖ మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి చేసినటువంటి అనుచిత వ్యాఖ్యలపై ఖండిస్తూ మాదిగ జర్నలిస్టుల ఫోరమ్ ప్రెస్ మీట్ ద్వారా తీవ్రంగా ఖండించిది. సోమవారం సూర్యాపేట జిల్లా హుజుర్ నగర్ లో ఎంజేఎఫ్ రాష్ట్ర నాయకులు పడిశాల రఘు మాట్లాడుతూ అంబేద్కర్‌ను కించపరిచేలా దేశ ప్రజల మనోభావాలను దెబ్బతీసిన అమిత్ షా చేసిన వ్యాఖ్యలను ఆయన తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అంబేద్కర్‌ను అవమానిస్తే దేశం సహించబోదన్నారు. అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అమిత్ షా క్షమాపణ చెప్పాలని వారు డిమాండ్ చేశారు. మతోన్మాద మంత్రికి బుద్ధి ప్రసాదించాలని వారు ఎద్దేవా చేశారు. దేశానికి దిశా నిర్దేశం చేసిన అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. వెంటనే బేషరతుగా క్షమాపణ చెప్పి తన మంత్రి పదవికి రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి తోటపల్లి నాగరాజు, జిల్లా ఎంజేఎఫ్ అధికార ప్రతి నిధి దేవపంగు బాబు మాదిగ, జిల్లా సంయుక్త కార్యదర్శి కొమ్ము మహేష్ మాదిగ,నేలమరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# గత సాంప్రదాయాన్ని ప్రభుత్వం కొనసాగించాలి

క్రైస్తవ సోదరుల ప్రేమ విందులో సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 23)

సూర్యాపేట:





గత సాంప్రదాయాన్ని ప్రభుత్వం కొనసాగించాలని మార్పు ముందుకు తీసుకుపోతుందనుకుంటే వెనక్కు తీసుకుపోతుందని గత పదేళ్లుగా ప్రతి ఏడాది కేసీఆర్ క్రైస్తవ సోదరులకు ఇచ్చే వస్త్రాలు ఈ ఏడాది ఎగిరిపోయాయని వచ్చే ఏడాదైనా వస్త్రాలు రావాలని యేసును గట్టిగా ప్రార్థించాలని మాజీమంత్రి సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో సూర్యాపేట ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సూర్యాపేట అసెంబ్లీ నియోజకవర్గ క్రిస్మస్ సంబరాల ప్రేమ విందు కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఏడాది తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కేసీఆర్ ఇచ్చిన ఉత్తర్వుల మేరకు ప్రభుత్వమే ప్రేమ విందు ఏర్పాటు చేస్తుందని అందులో భాగంగానే సూర్యాపేటలో నేడు క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ ప్రేమ విందు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఏసుప్రభు మంచివాడేనని అందరిని సమానంగా చూస్తాడని పూజారులు మారినప్పుడే సమస్యలు ఎదురవుతాయని ప్రస్తుతం క్రైస్తవ సోదరుల్లో ఆ లోటు కనిపిస్తుంది అన్నారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచానికే మార్గం చూపించాడని అందరిని సమానంగా చూసేందుకు అన్ని వర్గాల ప్రజలు సుఖసంతోషాలతో పండుగలు జరుపుకోవాలని ఆకాంక్షించాడన్నారు. తెలంగాణ రాకముందు పండుగ చేసుకోవాలంటే కన్నబిడ్డలకు తల్లిదండ్రులకు అన్నం పెట్టలేని పరిస్థితి నుంచి బయటపడాలని కేసీఆర్ అన్ని మతాల పండుగలకు ఉచిత వస్త్రాలు అందజేసే గొప్ప కార్యక్రమాన్ని చేపట్టి సర్వ మానవ సౌభ్రాతృత్వం అంటే ఇదని ప్రపంచానికి చూపించండన్నారు. వచ్చే ఏడాది అయినా వస్త్రాలు రావాలని కోరుకుందామన్నారు. సూర్యాపేటలో గతంలో మాదిరిగా మంచి పట్టణంగా అందరి పండుగలను ఒకరికి ఒకరు కలిసి జరుపుకునే సాంప్రదాయాన్ని కొనసాగించాలన్నారు. మళ్లీ వచ్చే ఏడాది క్రిస్మస్ వరకు ప్రతి ఒక్కరికి యేసు మంచి జీవితాన్ని ప్రసాదించాలని కోరుతూ క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ, వైస్ చైర్మన్ పుట్ట కిషోర్, ఆర్డీఓ వేణు మాధవ్, జిల్లా మైనార్టీ అధికారి జగదీష్, ఆయా మండలాల తహసిల్దార్లు, , పీస్ కమిటీ అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్, ట్రెజరర్ వరికుప్పల మత్తయి, దైవ జనులు దానియేలు, గాబ్రియేలు, జలగం జేమ్స్, బాలాజీ నాయక్, పల్స సజీవ, ఇరుగు సాంసోన్, లాజర్, రూబెన్, బాబూరావు, మార్కు, క్రిస్టోఫర్, అబ్రహం, తదితరులు ఉన్నారు.

# విద్యార్థిని విద్యార్థులు గణిత శాస్త్ర ప్రాముఖ్యతను తెలియజేస్తూ....

మహేశ్వరం మెడల్ స్కూల్లో గణిత శాస్త్ర దినోత్సవం ఘనంగా నిర్వహించిన ఉపాధ్యాయులు

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 23 చిక్కిరి శ్రీకాంత్



మహేశ్వరం మండల కేంద్రంలో గల తెలంగాణ మోడల్ స్కూల్ మహేశ్వరంలో గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జన్మదిన సందర్భంగా పాఠశాలలో గణిత శాస్త్ర దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ రకాల మ్యాథ్స్ ప్రాజెక్టులు,నమూనాలు పాఠశాలలో ప్రదర్శించడం జరిగింది. అలాగే విద్యార్థులకు వివిధ రకాల క్విజ్ పోటీలు,మ్యాథ్స్ రంగోలి మరియు రూబ్రిక్స్ క్యూబ్ పోటీలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ ఈ.గోపి మాట్లాడుతూ గణిత శాస్త్ర ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియజేస్తూ భవిష్యత్తులో గణిత శాస్త్రం ద్వారా ఉద్యోగ అవకాశాల గురుంచి తెలియజేసి విద్యార్థులకు మార్గదర్శకం చేశారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు వాసవి ది గ్లోబల్ స్కూల్ (అమీర్ పేట్ గ్రామం) ఆధ్వర్యంలో బహుమతులు ప్రదానం చేయడం జరిగింది. అలాగే వాసవి స్కూల్ యాజమాన్యం జి.శ్యామ్ సుందర్ రెడ్డి,చిటికెల ప్రవీణ్ మరియు ఏ.మహేష్ మాట్లాడుతూ భవిష్యత్తులో పాఠశాలకు కావలసిన సహాయ సహకారాలు అందిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గణిత ఉపాధ్యాయులు వత్సల కుమారి,నాగకళ,సురయ బేగం,పాఠశాల ఉపాధ్యాయ బృందం మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగిసిన జిల్లా స్థాయి సీఎం కప్ సైక్లింగ్ క్రీడా పోటీలు

సైక్లింగ్ క్రీడా పోటీలలో విశేష ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచిన అంబిటస్ ది స్కూల్ విద్యార్థులు –చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి

ప్రజా గొంతుక న్యూస్ /చౌటుప్పల్



స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ, రంగారెడ్డి జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఆదేశాల మేరకు రంగారెడ్డి జిల్లా స్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలను రంగారెడ్డి జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఈ నెల 21న తుక్కుగూడలో 300 మంది సైక్లిస్టులతో ఘనంగా నిర్వహించారు. ఈ పోటీలలో చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని అంబిటస్ ది స్కూల్ విద్యార్థులు విశేష ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారు. విజేతగా నిలిచిన విద్యార్థులను చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి అభినందించారు. ఈ పోటీలకు ముఖ్య అతిథులుగా రాష్ట్ర సైకిల్ అసోసియేషన్ ప్రెసిడెంట్, తెలంగాణ ఒలంపిక్ అసోసియేషన్ సెక్రెటరీ మల్లారెడ్డి పాల్గొని విజేతలుగా నిలిచిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోటీలలో విజేతలుగా నిలిచినవారు ఈ నెల 27, 28, 29 తేదీలలో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ సైక్లింగ్ పోటీలకు ఎంపిక అవతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో తుక్కుగూడ మున్సిపల్ చైర్ పర్సన్ హేమలత రాజు గౌడ్, మౌంట్ ఎల్లి పబ్లిక్ స్కూల్, అంబిటస్ ది స్కూల్ చైర్మన్ కుంచారం జైపాల్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా పిడి భాస్కర్ రెడ్డి, కౌన్సిలర్స్ రాజు, భావన సుధాకర్, రంగారెడ్డి జిల్లా సైకిల్ అసోసియేషన్ సెక్రెటరీ రమేష్, ఆర్టీసీ బర్కత్ పుర డిపో మేనేజర్ మంజుల, వందేమాతరం ఫౌండేషన్ సభ్యులు చిత్తరంజన్ దాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్రాంతికి కొత్త రేషన్ కార్డులు ప్రభుత్వం ఆమోదం.

ప్రభుత్వం జారీ చేయడం పై హర్షం వ్యక్తం చేసిన జిల్లా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి గంగాధర్.

శివంపేట. ప్రజా గొంతుక న్యూస్, డిసెంబర్ 23:



ఆరున్నర ఏళ్ల తర్వాత మోక్షం,చిప్స్ తో కూడిన స్మార్ట్ కార్డు, అసెంబ్లీలో మంత్రి ఉత్తమ్ ప్రకటన,రేషన్ కార్డుకు ఈ కేవైసీ తప్పనిసరి,డిసెంబర్ 31 వరకే తుదికడుగు, కొత్త సంవత్సరం సంక్రాంతి పండుగ కొత్త రేషన్ కార్డులను జారీ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఇందుకు సంబంధించి మంత్రి ఉత్తమ కుమార్ రెడ్డి అసెంబ్లీలో ప్రకటించగా, దరఖాస్తుదారుల ఆరేళ్ల నిరీక్షణకు మోక్షం లభించనుంది. గతంలో వేసిన క్యాబినెట్ సార్ కమిటీ సూచనలతో పాటు ఎమ్మెల్యేలు,ఎమ్మెల్సీలు,ఎంపీల రేషన్ కార్డుల జారీ ప్రక్రియ ఉంటుందని మంత్రి ప్రకటించగా కలెక్టర్లకు ఆదేశాలు రావాల్సి ఉంది కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న అనేక పథకాలు తెల్ల రేషన్ కార్డులతో మనసంతానమై ఉన్నాయి. ఆరేండ్లుగా కొత్త కార్డుల జారీ ప్రక్రియ లేకపోవడం ఉన్న పిల్లల పేర్లు నమోదు చేసి అవకాశం లేక అనేక కుటుంబాలు వీటి దూరంగా ఉండవలసిన పరిస్థితి నెలకొంది. ప్రస్తుతం మెదక్ జిల్లాలో 520 స్టేషన్ దుకాణాలు ఉండగా, అంతోద్యయ కార్డులు 13, 871 ఆహార భద్రత కార్డులు 199,917అన్నపూర్ణ కార్డులు 62 ఉన్నాయి. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో 2009 జూన్ 30 న తెల్ల రేషన్ కార్డుల జారీ ప్రక్రియ నిలిపివేయగా,2020లో రాష్ట్రవ్యాప్తంగా కొంతమందికి వచ్చినట్టే వచ్చి ఫ్రిడ్జింగ్ విధించింది. నాటి నుండి నేటి వరకు కొత్తగా వివాహం చేసుకున్న దంపతుల, ఉమ్మడి కుటుంబాల నుండి, విడిగా ఉన్నవారు కొత్త రేషన్ కార్డ్ కోసం ఎదురు చూస్తున్నారు. కాగా వీరిలో ఇప్పటికే తెల్ల రేషన్ కార్డులో ఉన్నప్పటికీ పిల్లలు పుట్టిన తర్వాత వారి పేర్లను చేర్చడం ఆధారం అడ్రస్, ఫోన్ నెంబర్లు సరి చేసుకునేందుకు దరఖాస్తు చేసుకున్నారు. 20 వేలకు పైగా దరఖాస్తులు జిల్లా వ్యాప్తంగా చేసుకోవడం జరిగింది.

# ప్రజావాణి దరఖాస్తులను పరిష్కారించాలి ...అదనపు కలెక్టర్ డి.వేణు

ప్రజా గొంతుక పెద్దపల్లి ప్రతినిధి:



ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అదనపు కలెక్టర్ డి.వేణు సంబంధిత అధికారులకు తెలిపారు. సోమవారం ప్రజావాణి సందర్భంగా సమీకృత జిల్లా కలెక్టరేట్ లో అదనపు కలెక్టర్ డి.వేణు ప్రజల దరఖాస్తులను స్వీకరించారు. మంథని పట్టణానికి చెందిన ఏ. శంకర్ గౌడ్ మంథని గీత పారిశ్రామిక సహకార సంఘం పరిధిలోని కే.శంకర్ గౌడ్ అనుమతి లేకుండా ఈత తాటి చెట్లను గీస్తున్నారని, ఇతనిపై ఫిర్యాదు చేసినప్పటికీ సీఐ అధికారి ఎటువంటి చర్యలు తీసుకోలేదని, సంబంధిత అధికారిపై విచారణ చేసి తగు చర్యలు తీసుకుని గీత కార్మికులు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా అబ్కారీ శాఖ అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. రామగుండం 6వ డివిజన్ కు చెందిన ఎం.లక్ష్మన్ వృద్ధాప్య పెన్షన్ మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ధర్మారం మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన బి.సంతోష్ నాయక్ తనకు కార్పొరేషన్ ద్వారా టీ స్టాల్ మంజూరు చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారని, నాయందు దయ తలిచి దానికి సంబంధించిన డబ్బులు త్వరగా వచ్చేటట్లు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా జిల్లా గిరిజన అభివృద్ధి అధికారికి రాస్తూ విచారించి వెంటనే చర్యలు చేపట్టాలని అదుపు కలెక్టర్ పేర్కొన్నారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదల ఇండ్లనుకూల్చడం సరికాదన్నబాలస్వామి

ప్రజా గొంతుక/బోడుప్పల్ 23 డిసెంబర్ 2024.





బోడుప్పల్ మున్సిపల్ పరిధిలోని దేవేందర్ నగర్ ఫేస్ టు కాలనీలో ప్రభుత్వ పాఠశాల వెనుక భాగంలో నిర్మించుకున్నటువంటి ఇండ్లను ప్రభుత్వ అధికారులు తొలగించడం చాలా అన్యాయం అన్నారు ఈ సందర్భంగా వేముల బాలస్వామి మాట్లాడుతూ ఇక్కడ ఇండ్లు నిర్మించుకున్న వాళ్ళందరూ కూడా గత 15 20 సంవత్సరాల నుండి ఇక్కడే నివసిస్తున్నారు. వాళ్ళ ఇళ్లకు సంబంధించినటువంటి పేపర్లు గానీ దస్తావేజులు గాని అధికారులతో చాలాసార్లు సందర్భంగా విన్నవించుకోవడం జరిగింది వాళ్ల ఆర్థిక పరిస్థితి కారణంగా వాళ్లకు సరైన డబ్బులు లేకపోవడం వలన ఇన్ని రోజులు ఇండ్ల నిర్మాణం చేపట్టలేకపోయారు. కుటుంబం పెరిగి పిల్లల పెరగడం వల్ల ఉండడానికి ఇబ్బంది ఏర్పడి అక్కడ ఇక్కడ అప్పులు చేసి ఇల్లు నిర్మించుకోవడం జరిగింది. అలాంటి వాళ్ళు ఇంగ్లాండ్ తొలిగించడం చాలా అన్యాయమని ఈ విధంగా దళితులపై దాడి చేయడం ఎంతవరకు సమంజసం అని అన్నారు. ఈ ఇండ్ల విషయమైఎంత దూరం కైనా వెళ్తామని అవసరమైతే ధర్నా కూడా చేపడతామని మాకు న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగిస్తామని అన్నారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు మాట్లాడుతూ మాకు ఎలాంటి పార్టీలతోటి సంబంధం లేకుండా గతంలో గెలిచిన వాళ్లకి అన్ని రకాలుగా సపోర్ట్ చేసినాము అలాంటిది మాకు ఈ విధంగా అన్యాయం చేయడం ఏ విధంగా సమంజసం అని అన్నారు..




# డబ్ల్యూ ఎంఈ చర్చి ఆధ్వర్యంలో ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

ప్రజా గొంతుక న్యూస్, సూర్యాపేట:

ఏసుప్రభు లోక రక్షకుడు అని ముఖ్య ప్రసంగికులు కోనేరు ప్రభు ప్రసాద్ అన్నారు. గోపాలపురం డబ్ల్యూ ఎం ఈ చర్చి నందు రెవ రెండ్ డాక్టర్ పి, ఆంధ్ర, తెలంగాణ ఉమ్మడి రాష్ట్రాల డబ్ల్యూ యం ఈ డైరెక్టర్ జాన్ మార్క్ ఆధ్వర్యంలో ఆధ్వర్యంలో సెమీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు ముఖ్య ప్రసంగికులుగా డాక్టర్ కోనేరు ప్రభు ప్రసాద్ హాజరై క్రిస్మస్ సందేశాన్ని ఇచ్చారు. ఈ లోక ప్రజలందరి కొరకు శాంతి ప్రదాతగా ఏసుక్రీస్తు జన్మించాడు ఆయనను నమ్మిన వారికి రక్షణ విమోచన కలిగించువాడని తెలియజేస్తూ క్రిస్మస్ శుభములు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమంలో పాలు పొందిన దైవ సేవకులు కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట నియోజకవర్గ అధ్యక్షులు రెవ డా జలగం జేమ్స్ , సూర్యాపేట పట్టణ అధ్యక్షులు ఐఎం గాబ్రియేలు , పట్టణ సెక్రెటర్ రెవ లాకు నాయక్ సూర్యాపేట, మండల అధ్యక్షులు ఎల్క ప్రభాకర్,సూర్యాపేట రూరల్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఏర్పుల క్రిష్టఫర్ ,పి మార్క్,నతానియల్ సిరిపంగి సీమెన్ తదితరులు పాల్గొన్నారు

# 6వ ప్రపంచ తెలుగు మహాసభలకు యువ కవి రవీంద్రాచారి

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:



డిసెంబర్ 28, 29 రెండు రోజుల పాటు అమరజీవి పొట్టి శ్రీరాములు సభా ప్రాంగణం లో జరిగే 6 వ,ప్రపంచ తెలుగు రచయితల మహాసభలకు ప్రతినిధిగా ఓదెల మండల కేంద్రంనికి చెందిన యువ కవి చిత్రకారులు గవర్నర్ అవార్డు గ్రహీత బ్రాహ్మండ్లపల్లి రవీంద్ర చారి రెండు రోజులు విజయవాడలో జరిగే ప్రపంచ తెలుగు రచయితల మహాసభల నిర్వాహకుల నుండి ఆహ్వానం అందినట్లు రవీంద్ర చారి తెలిపారు. ప్రతి రెండేళ్లకు ఒకసారి జరిగే మహాసభలు రెండు రాష్ట్రాల నుండి కాకుండా ఇతర రాష్ట్రాల,దేశాల నుండి కవులు కవయిత్రులు పాల్గొననున్నారు. ఈ కార్యక్రమానికి గాను ముఖ్య అతిథులుగా సినీ గేయ రచయితలు జాతియ అవార్డు గ్రహీత సుద్దాల అశోక్ తేజ, గోరేటి వెంకన్న, అనంత శ్రీరామ్, కార్యక్రమానికి రానున్నారు. తెలియజేశారు.



# రైతుల పక్షపాతి సిఎం రేవంత్ రెడ్డి

జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన మార్కెట్ ఛైర్మన్ శివరాజ్ యాదవ్

ప్రజా గొంతుక ప్రతినిధి/జనగామ:

రైతుల పక్షపాతి సిఎం రేవంత్ రెడ్డి అని వ్యవసాయ మార్కెట్ కమిటీ ఛైర్మన్ బనుక శివరాజ్ యాదవ్ అన్నారు. జాతీయ రైతు దినోత్సవం సందర్భంగా శివరాజ్ ఆధ్వర్యంలో రైతులను ఘనంగా సన్మానించి మిఠాయిలు తినిపించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రైతును రాజుని చేయడం మా ప్రభుత్వం లక్ష్యమని,రైతుల కోసం రైతు భరోసా,రైతు రుణమాఫీ,రైతులకు అనేక అభివృద్ధి ఫలాలు అందేవిధంగా తొందర్లో రైతు భరోసా కూడా ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. మార్కెట్ అభివృద్ధి కోసం ఎల్లవేళలా అందరి కృషి ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు మోకు కనకా రెడ్డి,పిసిసి సభ్యులు చెంచారపు శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ ప్రత్యేక శ్రేణి కార్యదర్శి శ్రీనివాస్,ప్యాక్స్ ఛైర్మన్ లు గొంగిడి నరసింహా రెడ్డి,చిమలపటి రవీందర్,ఏఎంసీ డైరెక్టర్లు బుట్రేడ్డి శ్రీలత రెడ్డి,నాగ బండి రవీందర్,భానోత్ బన్సి నాయక్,బంధ కుమార్,ఏఎంసీ సూపర్వైజర్ లు శ్రీనివాస్, నాగార్జున,జనగామ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లింగాల నర్సిరెడ్డి,సేవాదళ్ నాయకులు సుంకరి శ్రీనివాస్ రెడ్డి,దాసరి శేఖర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు బడికే కృష్ణస్వామి,యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు ప్రకాష్ యాదవ్,నాయకులు రామోజీ, మిట్య నాయక్,స్టాలిన్,ప్రసాద్, మచ్చ ప్రవీణ్,వినోద్,పృథ్వీరాజ్, రఘు,ప్రభాకర్,ప్రవర్తన్,రైతులు రామచందర్,ఎల్లయ్య, కొమురయ్య బీరయ్య,పుట్టపాక కుమార్, రమేష్,రాజు, ఏఎంసీ అధికారులు,రైతులు,కాంగ్రెస్ కుటుంబ సభ్యులు,మార్కెట్ వ్యాపారులు,దడ్వాయిలు,హమాలీలు,మరియు వివిధ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొనడం జరిగింది.

# కుల మతాలకతీతంగా సూర్యాపేట జిల్లా టీజేఏ ప్రెస్ క్లబ్ నందు ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకలు




ప్రజా గొంతుక న్యూస్ ,హుజూర్ నగర్

సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలోని తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టిజేఏ) ప్రెస్ క్లబ్ లో సోమవారం సాయంత్రం కొత్తపల్లి మధుసూదన్, కొత్తపల్లి కుమార్, భీమపంగు వెంకటేశ్వర్లు,బయ్యారపు రవీందర్, కొమ్ము మహేష్ తదితరుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసి ఘనంగా మినీ క్రిస్మస్ వేడుకల నిర్వహించారు. అనంతరం కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ క్రిస్మస్ కానుకలను అందజేశారు. ఈ కార్యక్రమంలో టీజేఏ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు షేక్ సైదా మాట్లాడుతూ కుల మతాలకతీతంగా జర్నలిస్టులు అందరూ కలిసి క్రిస్టమస్ వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా ప్రజలందరికి క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో షేక్ నవాబ్ జానీ,మహమ్మద్ యాసిన్ బాబా,నందిగామ నాగేందర్, కోల్లోజు నాగేంద్రా చారి, కొండమీది నరసింహ రావు,పెందుర్తి సతీష్, షేక్ నాగుల్ మీరా పాల్గొన్నారు.

# మార్కెట్ ఛైర్మన్ ఆంజనేయులుకు ఘనంగా సన్మానం



జిల్లా అఖిల భారత బంజారా సేవా సంఘం అధ్యక్షులు రాహుల్ నాయక్

కుల్కచర్ల, ప్రజా గొంతుక (ఘంటసాల పెంటయ్య):

వికారాబాద్ జిల్లా కుల్కచర్ల మండల కేంద్రంలో నూతనంగా మార్కెట్ కమిటీ ఛైర్మన్ గా ఎన్నికైనా మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బిఎస్ ఆంజనేయులును జిల్లా అఖిల భారత బంజారా సేవా సంఘం అధ్యక్షులు రాహుల్ నాయక్ మర్యాద పూర్వకంగా కలిసి పూలమాల శాలువతో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా రాహుల్ నాయక్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించినారని అన్నారు. తర్వాత రాజకీయ రంగంలో రాణించి అంచలంచలుగా ఎదిగారని కొనియాడారు. మండలంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అహర్నిశలు కృషి చేశారని తెలిపారు. రాజకీయ పరంగా భవిష్యత్తులో ఇంకా మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సేవాలాల్ సేన కుల్దీప్ సింగ్,మండల యూత్ నాయకులు జంగయ్య పాల్గొన్నారు.

# రైతుల దినోత్సవం ప్రభుత్వం ఒక పండుగలాగా జరపాలి శ్రీకాంత్

రైతుల దినోత్సవం రోజున ప్రతి గవర్నమెంట్ ఆఫీసులలో జెండాలు ఎగరేసే విధంగా ప్రభుత్వం ఏర్పాటు చేయాలి చిక్కిరి శ్రీకాంత్ రైతు లేనిదే రాజ్యం లేదు - రైతు దేశానికి వెన్నుముక శ్రీకాంత్. రైతుల దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ అసైన్ భూమి సమితి రంగారెడ్డి జిల్లా వైస్ ప్రెసిడెంట్ చిక్కిరి శ్రీకాంత్

ప్రజా గొంతుక ప్రతినిధి మహేశ్వరం డిసెంబర్ 23



మన భారతదేశంలోనే రైతే రాజు అనే చెప్పుకునే విధంగా ఉండే మనము రైతుల పట్ల చిన్నచూపు చూడడం అనేది చాలా బాధాకరం రైతులను ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 23వ తారీకున రైతు దినోత్సవం గా ప్రభుత్వం ప్రతి గవర్నమెంటు ఆఫీస్ లలో రైతు జెండాలు ఎగరేసే విధంగా ఉండాలి అప్పుడే రైతే రాజు అనే విధంగా ఉంటుందని చిక్కిరి శ్రీకాంత్ తెలియజేశారు

# అక్రమ కట్టడాలపై ఉక్కు పాదం మోపుతున్న అధికారులు



ప్రజా గొంతుక/బోడుప్పల్ 23 డిసెంబర్ 2024

బోడుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని దేవేందర్ నగర్ ఫేస్2 కాలనీలో ప్రభుత్వ పాఠశాల వెనకాల భాగంలో అక్రమంగా నిర్మించినటువంటి ఇండ్లను తొలగించాలనిమేడిపల్లి ఎమ్మార్వో హసీనా మేడం ఆదేశాల అనుసారం డిప్యూటీ ఎమ్మార్వో ,ఆర్ఐ రాకేష్ ఆధ్వర్యంలో భారీ పోలీస్ బందోబస్తు మధ్య అక్రమంగా నిర్మించినటువంటి రెండు ఇండ్లను నేల మట్టం చేశారు. ఈ సందర్భంగా భారీ బందోబస్తు మధ్య ఇంట్లో సామాన్లు ఏవి తీయకుండానే రెండు ఇండ్లను పూర్తిగా కూల్చి వేయడం జరిగింది ఈ సంఘటనతో కాలనీలోని ప్రజలుఒకేసారి భయం ఆందోళనకు గురయ్యారు. ఇంత పెద్ద బందోబస్తు మధ్య ఇల్లు కూల్చివేయడంతో కాలనీ వాళ్ళందరూ ఒకేసారి షాక్ గురయ్యారు. ఈ సందర్భంగా ఈ భారీ బందోబస్తు మధ్య కూల్చిన ఇండ్లలోని పిల్లలు పెద్దలు ఒకేసారి భారీ షాక్ గురయ్యారు. ఈ సందర్భంగా ప్రభుత్వ అధికారులు మాట్లాడుతూ ఇది ప్రభుత్వ స్థలం ఇందులో ఇండ్ల నిర్మాణం చేపట్టిన కేసులు ఫైల్ చేసి జైలు పంపుతామని హెచ్చరించారు ఇంకా ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది %తీ% రెవిన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు,

# జీలకుంటలో వీరంగం సృష్టిస్తున్న కోతులు కుక్కలు...పట్టించుకోని అధికారులు

ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:






ఓదెల మండలంలోని జీలకుంట గ్రామంలో కుక్కలు, కోతులు వీరంగం సృష్టిస్తున్నాయి. గ్రామంలో విపరీతమైన కోతులు, కుక్కలతో ప్రజలు భయభ్రాంతులకు గురి అవుతున్నారు. ఇంటి వద్ద నుండి బయటికి వెళ్దామంటే వెళ్లలేని పరిస్థితులు ఎదురయ్యాయని వాపోయారు. పెంకుటిల్లుల పైన కోతులు అనేక నష్టాలకు గురి చేస్తున్నాయని అన్నారు. కావున స్థానిక అధికారులు చొరవ చూపి కుక్కల కోతుల నుండి రక్షించాలని స్థానికులు కోరారు.

# అంగన్వాడి కేంద్రాల్లో నాణ్యమైన విద్యాబోధన .




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా

తాండూర్ మండలం మాదారం అంగన్వాడీ కేంద్రానికి వచ్చే చిన్నారులకు నాణ్యమైన విద్య బోధన అందించడం జరుగుతుందని అంగన్వాడి ఉపాధ్యాయురాలు కృష్ణ పెళ్లి మీనా తెలిపారు సోమవారం రోజున మాదారం అంగన్వాడి 3 కేంద్రంలో ఓం వీర్ బాల్ దివాస్ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి చిన్నారులచే డ్రాయింగ్ వేయించడం జరిగింది . అలాగే కేంద్రానికి వచ్చిన తల్లులకు పిల్లల గురించి వారి మీద వికాసం వారి స్థితిగతుల గురించి వివరించడం జరిగింది . అలాగే ప్రతిరోజు చిన్నారులకు వారికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధన ఆటపాటలను నిర్వహిస్తూ నాణ్యమైన భోజనాన్ని కూడా అందించడం జరుగుతుందన్నారు. అంగన్వాడి సూపర్వైజర్ పర్యవేక్షణలో చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ చూపిస్తూ వారానికి ఒకసారి వైద్య పరీక్షలు పిల్లల బరువు ఎత్తులను కూడా కేంద్రాల్లో చూపించడం జరుగుతుందని ఆమె తెలిపారు.

# ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి.

పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్ ఫీజు రియంబర్స్మెంట్స్ తక్షణమే విడుదల చేయాలి-ఎస్ఎఫ్ఐ డిమాండ్.

ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా






సోమవారం పెండింగు బిల్లులను వెంటనే విద్యార్థులకు విడుదల చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాలయం ముట్టరించినారు మంచిర్యాల జిల్లా అధ్యక్ష కార్యదర్శి దాగం శ్రీకాంత్, ఈదునూరి అభినవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో సంవత్సరానికి 14 లక్షల మంది విద్యార్థులు స్కాలర్షిప్ కోసం దరఖాస్తు చేసుకుంటున్నారు. వీరికి సంవత్సరానికి 3,000 కోట్లు అవసరం అవుతాయి. కానీ 2019 నుండి ఇప్పటివరకు బగాయిలు పేరుకుపోయి ఉన్నాయి.2020-2021-2366 కోట్లు),21:22-2312968. 14 కోట్లు) మొత్తం 8814.57 కోట్లు రూపాయల ఫీజులు బకాయిలు పెండింగ్ లో ఉన్నాయి.విద్యాసంస్థలు స్కాలర్షిప్ ఫీజు రీఎంబర్స్ మెంట్ పై ఆధారపడి విద్ కూడా విద్యాసంస్థలు పడిపిస్తున్న దగ్గకాకపోవడంతో కళాశాలను మూతచేస్ఈ సంవత్సరం రాష్ట్రంలో 166ఇంటర్, 72 డిగ్రీ, 29 ఇంజనీరింగ్, 47 పారామెడికల్ కళాశాలలు మూత పడ్డాయి. స్థానిక మంచిర్యాల జిల్లాలో కూడా వివేకానంద. పాలిటె కళాశాల విషన్ జూనియర్ కళాశాల యాజమాన్యలు స్కాలర్షిప్స్ రాని కారణంగా, కళాశాల మూత వేయడం జరిగింది. గతంలో ప్రైవేట్ యాజమాన్యాలు కూడా ఫీజులు విడుదల చేయాలని స్వయంగా పోరుబాట పట్టారు.వెంటనే పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్మెంట్ విడుదల చేయాలని భారత ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటీగా డిమాండ్ చేస్తున్నామని అన్నారు.పెండింగ్ లో ఉన్న 8714.57 కోట్ల స్కాలర్షిన్స్, ఫీజు రియంబర్స్మెంట్స్ వెంటనే విడుదల చేయాలని మంచిర్యాల జిల్లా కమిటీగా కలెక్టరేట్ ముట్టడి చేయడం జరిగింది. ప్రతి మండలానికి రెగ్యులర్ మండల విద్యాశాఖ అధికారిని నియమించాలని కోరారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయాలని కోరారు.రానున్న రోజులలోజిల్లా కలెక్టరేట్లతో పాటు వేలాది మంది విద్యార్థులను సమకూర్చి తెలంగాణ రాష్ట్ర సెక్రెటరీ చేస్తామని డిమాండ్ చేస్తున్నాము.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మంచిర్యాల జిల్లా కమిటి సభ్యులు బండి సత్యనారాయణ, శ్రావణి, స్ఫూర్తి, బెల్లంపల్లి మండల నాయకులు నిఖిల్, రాంపరేన్ సాయి, సాయికృష్ణ, మధు, తదితరులు పాల్గొన్నారు.

## ముప్పారం గ్రామంలో దుప్పట్ల పంపిణీ కార్యక్రమం ఈ69 తెలుగు గళం న్యూస్ ఆధ్వర్యంలో

-స్టేట్ బ్యూరో ఎండి సలీం, హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అనిల్ రాజ్ ల సహకారంతో

ప్రజా గొంతుక న్యూస్ /స్టేషన్ ఘనపూర్/ ప్రతినిధి



ముఖ్య అతిథులుగా ఎంపీడీవో అనిల్ కుమార్, ఎంపీఓ సయ్యద్ అఫ్జల్, ఎస్సై నరసింహారావు, ఏఎస్ఐ సమ్మిరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ముప్పారం గ్రామంలోనీ ఎస్సీ కాలనీలో ఈ 69 తెలుగు గళం న్యూస్ సంస్థ ఆధ్వర్యంలో స్టేట్ బ్యూరో ఎం డి సలీం,హనుమకొండ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ అనిల్ రాజ్ ల సహకారంతో పేదవృద్ధులకు,వితంతువులకు సమాజ సేవలో భాగంగా ముఖ్య అతిధుల చేతుల మీదుగా దుప్పట్లు పంపిణి చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎంపీడీవో అనిల్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ చలి కాలంలో ఆరోగ్య పరమైన సమస్యలు వస్తాయని మానవతా దృక్పథంతో బడుగు బలహీన వర్గాలకు ఈ69 తెలుగు గళం న్యూస్ యాజమాన్యం తరుపున దుప్పట్ల పంపిణీ కార్యక్రమం చేపట్టడం హర్షించ దగ్గ విషయమనిఅన్నాడు.ఈ మహత్తరమైన కార్యక్రమంలో పాల్గొనడం చాలాసంతోషంగా ఉందని అన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు ప్రతి ఒక్కరు చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో ఎంపిఓ సయ్యద్ అఫ్జల్,ఎస్సై నరసింహా రావు,ఏ.ఎస్సై సమ్మిరెడ్డి,గ్రామ కార్యదర్శి సురేష్, పెన్ గన్ ఉమ్మడి వరంగల్ జిల్లా స్టాఫ్ రిపోర్టర్ చిట్యాల రమేష్,ఘంటరావం రిపోర్టర్ చిట్యాల రమేష్,వివేకా సమయం రిపోర్టర్ అన్నం లక్ష్మి నారాయణ,ఈ 69 ధర్మసాగర్ మండల్ రిపోర్టర్ స్టీఫెన్ రాజ్, వర్ధన్నపెట్ రిపోర్టర్ వలిమ పాషా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చామల మహేందర్ రెడ్డి,మాజీ సర్పంచ్ గొల్లపల్లి వెంకటరాజ్యం,మాజీ ఎంపీటీసీ పెద్ది శ్రీనివాస్,కడియం యువసేన కన్వీనర్ కోతి సాంబరాజు గౌడ్, కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి చిట్యాల భరత్, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కార్యదర్శి కందుకూరి అజయ్,బీఆర్ఎస్ మహారాజ్ సంఘం అధ్యక్షుడు కందుకూరి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు కందుకూరి దయాకర్,మాతంగి జైపాల్,సిద్దెంకి సుమన్,కందుకూరి వెంకటేశం,మాచర్ల అనిల్,గ్రామ యువకులు ముఖ్య అతిథులుగా పాల్గొని దుప్పట్లు పంపిణీ చేశారు.అనంతరం ముఖ్య అతిథులుగా వచ్చిన వారికి ఈ 69 రిపోర్టర్లు సన్మానం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్న ప్రతి ఒక్కరికి ఈ 69 తెలుగు గళం న్యూస్ సంస్థ కృతజ్ఞతలు తెలపడం జరిగింది.

## ఎస్ సి ఎస్ టి మానిటరింగ్ నూతన కమిటీ ఏర్పాటు చేయాలి

ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలి ప్రజావాణిలో వినతి పత్రం అందజేసిన ఎరుకల సంఘం జిల్లా అధ్యక్షులు




ప్రజా గొంతుక న్యూస్ మంచిర్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో తెలంగాణ ఎరుకల ప్రజాసమితి జిల్లా అధ్యక్షులు ఉంద్రాళ్ళ ఎల్లయ్య ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ ని దశాబ్దాలుగా వారినే కొనసాగించడం జరుగుతుంది కాబట్టి నూతన కమిటీని ఏర్పాటు చేయాలని కోరినట్లు పత్రిక సమావేశంలో తెలిపారు. అంతే కాకుండా ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీలో ఎరుకల సంఘ ప్రతినిధులకు అవకాశం కల్పించాలని జిల్లా కలెక్టర్ ని కోరినట్లు తెలిపారు.దశాబ్దాల కాలంగా గిరిజనులలో ఎంతో వెనుకబాటుకు గురై ఇప్పటివరకు ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా అవకాశాలు లేక సమాజానికి దూరంగా జీవిస్తున్న మా ఎరుకల కులస్తులపైన దాడులు, మహిళలపై దాడులు జరుగుతున్నాయి కాబట్టి మా ప్రతినిధులకు ఎవరికైనా అవకాశం కల్పిస్తే మా కులానికి జరుగుతున్న అన్యాయాలను ప్రభుత్వ దృష్టికి తీసుకొని వచ్చి పరిష్కరించే అవకాశం ఉంటుంది కాబట్టి ఈ సారి అవకాశం కల్పించాలని కోరినట్లు తెలిపారు.దశాబ్దాల కాలంగా మాకు అవకాశం రాలేదు అన్నారు కాబట్టి ఈసారి ఎస్సి ఎస్టీ మానిటరింగ్ కమిటీ ఏర్పాటు చేసి అందులో ఎరుకల కులస్తులకు అవకాశం కల్పించాలని కోరారు.

## పాల్తీతండ ప్రభుత్వ స్కూల్ లో విద్యార్థులకి టై, బెల్టు, ఐడి కార్డులు, స్పోర్ట్ డ్రస్సులను పంపిణీ చేసిన బిజెపి నాయకులు

ప్రజా గొంతుక న్యూస్ ప్రతినిధి: నాగార్జున సాగర్ నియోజక వర్గం: (పాల్తి తండా)పెద్దవూర డిసెంబర్:23



నల్లగొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజక వర్గం పెద్దవూర మండలం పాల్తీతండ ప్రభుత్వ స్కూల్ లో విద్యార్థులకి టై, బెల్టు, ఐడి కార్డులు, స్పోర్ట్ డ్రస్సులను మండల విద్యాధికారి రాము చేతుల మీద గా పంపిణీ చేయడం జరిగింది. ఇట్టి సహాయ సహకారాలు అందించిన దాత బీజేపీ నాయకులు పాల్తి శంకర్ నాయక్ , (టై, బెల్ట్, ఐడి కార్డు) స్పోర్ట్ డ్రస్సులు( పాల్తి రమేష్ మంజుల) అందజేయడం జరిగింది,ఈ కార్యక్రమంలో యం ఈ వో రాము సార్ స్కూల్ టీచర్ యన్ సుశీల మేడం, జ్యోతి మేడం , గ్రామ మాజీ ఉప సర్పంచ్ పాల్తి హేమ నాయక్, గ్రామ నాయకులు పాల్తి శంకర్ నాయక్, పాల్తి రమేష్ నాయక్, పాల్తి హరిలాల్, పాల్తి రమేష్ నాయక్,పాల్తి రాందాస్ నాయక్ పాల్తి బలు నాయక్, పాల్తి మంజుల బొడి తదితరులు పాల్గొన్నారు .ఈ కార్యక్రమానికి సహకరించినటువంటి గ్రామ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలియజేస్తున్నాం



# తెలుగు వారి ఠీవి మన పి .వి

ప్రముఖ విద్యావేత్త,కవి,గాయకులు భవిష్య విద్యా సంస్థల అకాడమిక్ డీన్ కొంపల్లి దశరథ

ప్రజా గొంతుక న్యూస్, (డిసెంబర్ 23) సూర్యాపేట:

భారతదేశ ప్రధానమంత్రి పదవినిఅధిష్టించిన మొదటి దక్షిణాత్యుడు ఒకే ఒక్క తెలుగు వాడు పీవీ నరసింహారావు అని ప్రముఖ విద్యావేత్త,కవి, గాయకుడు, హైదరాబాద్ భవిష్య విద్యాసంస్థల అకడమిక్ డీన్ కొంపెల్లి దశరథ తెలిపారు. సోమవారం అరవింద్ అభిమానుల సంఘం ఆధ్వర్యంలో పీవీ నరసింహారావు 20 వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ పీవీ నరసింహారావు తెలంగాణలో పుట్టడం మన అందరి అదృష్టం అన్నారు. ముఖ్యమంత్రిగా ఆయన తెచ్చిన భూసంస్కరణలు భారతదేశ చరిత్రలోనే గొప్ప మలుపుకు పునాది వేశాయన్నారు. దేశంలో మొట్టమొదటి మానవ వనరుల శాఖ మంత్రిగా ప్రణాళిక బద్ధంగా తెచ్చిన ఆశ్రమ పాఠశాలలు మార్గదర్శకంగా నిలిచాయి అన్నారు. చిన్నాభిన్నమైన దేశ ఆర్థిక వ్యవస్థను ప్రధానిగా గాడిలో పెట్టేందుకు లిబర్లైజేషన్ గ్లోబలైజేషన్ విధానాలతో భారతదేశం ప్రపంచంతో పోటీపడేలా బాటలు వేశారని తెలిపారు. పివి పరిపాలన దక్షుడే కాకుండా గొప్ప సాహితి వేత్త,సంఘసంస్కర్త అని కొనియాడారు. రాజకీయాల్లో తీరిక లేకుండా ఉన్న తనకు ప్రియమైన సాహిత్య కృషి, కంప్యూటర్ను ఉపయోగించడము వంటి పనులు చేస్తూనే ఉండే వాడని,అతను చేసిన సాహిత్య కృషికి గుర్తింపుగా సాహిత్య అకాడమీ పురస్కారాన్ని కూడా అందుకున్నారన్నారు. అతనీ రచనల్లో ప్రఖ్యాతి చెందినది, ది ఇన్సైడర్ అనేది ఆయన ఆత్మ కథ. లోపలి మనిషిగా ఇది తెలుగులోకి అనువాదమైందన్నారు. పీవీ నరసింహారావు బహుభాషా కోవిదుడు అని 17 భాషల్లో అనర్గళంగా మాట్లాడగలరన్నారు. కోబాల్, బేసి,క్ యూనిక్స్ ప్రోగ్రామింగ్ వంటి మెషిన్ భాషలలో కూడా ప్రవేశం ఉందన్నారు. సహస్ర ఫన్ విశ్వనాథ సత్యనారాయణ రాసిన వెయ్యి పడగలకు హిందీ అనువాదం. ఈ పుస్తకానికి కేంద్ర సాహిత్య అకాడమీ బహుమతి అందుకున్నారన్నారు. ఫన్ లక్షత్ కోన్ గతో అన్న మరాఠీ పుస్తకానికి తెలుగు అనువాదం అబల జీవితం అని అన్నారు. ప్రముఖ రచయిత్రి జయప్రభ కవిత్వాన్ని ఆంగ్లంలోకి అనువదించాడన్నారు. తెలంగాణ సాయుధ పోరాట నేపథ్యంలో గొల్ల రామవ్వ కథ విజయ కలం పేరుతో కాకతీయ పత్రికలో 1949లో ప్రచురితమైందన్నారు. ఇవేగాక మరెన్నో వ్యాసాలు కలం పేరుతో వ్రాశాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో భవిష్య విద్యాసంస్థల సూర్యాపేట డివిజనల్ మేనేజర్ నామాల గురుమూర్తి, శ్రీరాములు, శ్రీనివాస చారి, మాధవి నల్గొండ డివిజనల్ మేనేజర్ వీరేష్ నవీన్ కుమార్ కోదాడ డివిజనల్ మేనేజర్ వెంకటేష్ రంగారెడ్డి డివిజనల్ మేనేజర్ శ్రీపతిరావు హైదరాబాద్ డివిజనల్ మేనేజర్ గోపాల్, లింగమూర్తి, వరంగల్ డివిజనల్ మేనేజర్ ఇంద్ల జయప్రసాద్ అరవింద్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## కొయ్యలగూడెం జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో లో ఘనంగా గణిత దినోత్సవ సంబరాలు

ప్రజా గొంతుక న్యూస్ / చౌటుప్పల్



చౌటుప్పల్ మండలం జెడ్పిహెచ్ఎస్ కొయ్యలగూడెం లో శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా పాఠశాలలో ఘనంగా గణిత దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులకు ఉపన్యాస పోటీలు మరియు వ్యాసరచన పోటీలు మరియు క్విజ్ పోటీలు నిర్వహించారు. మరియు విద్యార్థులచే గణిత మోడల్స్ తయారుచేసి ప్రదర్శింపజేశారు.వివిధ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దుర్గయ్య గణిత ఉపాధ్యాయులు జి నాగమణి, అర్చన,అరుణ ,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# హరిష్ రావును కలిసిన బచ్చన్నపేట బిఆర్ఎస్ నాయకులు

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం జనగామ జిల్లా బచ్చన్నపేట మండల టిఆర్ఎస్ పార్టీ నాయకులు హనుమకొండలో జరిగిన ప్రముఖ విద్యావేత్త కుమారుడి రిసెప్షన్లో జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి తో కలిసి మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలపై చర్చించారు. ఈ సందర్భంగా రైతుబంధు సమితి మాజీ అధ్యక్షుడు ఇర్రి రమణారెడ్డి, మండల అధ్యక్షుడు బోడిగంచంద్ర రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ కల్లూరి అనిల్ రెడ్డి, మాజీ సర్పంచ్ బాల్రెడ్డి, పి ఎస్ ఎస్ డైరెక్టర్ చందు తదితరులు పాల్గొన్నారు.

## మూడవ మహాసభలను జయప్రదం చేయండి
### సిపిఎం మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలం బచ్చన్నపేట ప్రధాన చౌరస్తాలో సిపిఎం పార్టీ జనగామ జిల్లా మూడవ మహాసభలను జయప్రదం చేయాలని కరపత్రాల ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బెల్లంకొండ వెంకటేష్ గారు మాట్లాడుతూ ఈనెల 27, 28 తేదీలలో స్టేషన్ఘన్పూర్ లో జరిగే సిపిఎం జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం పార్టీ నాయకులు పార్టీ సానుభూతిపరులు ప్రజలు కార్మికులు కర్షకులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యుడు అన్నబోయిన రాజు హమాలీ నాయకులు ఎర్ర కనకయ్య సిద్ధిరాములు చెప్పాల నరసింహులు బండారి రాములు తెలుగులో యాదగిరి కొమురయ్య వెంకటయ్య భాష సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.





# బీసీ సెల్ అధ్యక్షుడు ఆధ్వర్యంలో గుర్రపు బాలరాజు కు సన్మానం

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంతెలంగాణ రాష్ట్ర పద్మశాలి జాయింట్ సెక్రటరీ గుర్రపు బాలరాజు ని బచ్చన్నపేట మండలం కాంగ్రెస్ పార్టీ బీసీ సెల్ మండల అధ్యక్షుడు దాచేపల్లి నర్సింగరావు సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తనకు ఇంకా ఎన్నెన్నో పదవులు రావాలని ఆ దేవుని కోరుకున్నట్టుగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు మరియు మాజీ ఎంపీటీసీ అల్వాల రాధా ఎల్లయ్య, సందెల రాములు ,దేవరకొండ రమేష్ ,సూత్రమైన రామకృష్ణ, మాజీ ఉపసర్పంచ్ కొండా హరికృష్ణ వేముల బద్రీనాథ్, పందిపెల్లి నర్సిరెడ్డి, కురాకుల రవి, సంధి నర్సిరెడ్డి ,సమేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

## రైతు లేనిదే రాజ్యం లేదు - రైతు దేశానికి వెన్నుముక



ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:ఓదెల మండలం పోత్కపల్లి గ్రామానికి చెందిన యువరైతు ఉద్యమకారుడు వేయిగండ్ల తిరుపతి సోమవారం రైతు దినోత్సవం సందర్భంగా మాట్లాడుతూ,, మన భారతదేశంలోనే రైతే రాజు అనే చెప్పుకునే విధంగా ఉండే మనము రైతుల పట్ల చిన్నచూపు చూడడం అనేది చాలా బాధాకరం, రైతులను ప్రత్యేకంగా ప్రతి సంవత్సరం డిసెంబర్ 23వ తారీకున రైతు దినోత్సవం గా ప్రభుత్వం ప్రతి గవర్నమెంటు ఆఫీస్ లలో రైతు జెండాలు ఎగరేసే విధంగా ఉండాలి అప్పుడే రైతే రాజు అనే విధంగా ఉంటుందని పేర్కొన్నారు.

# విద్యార్థులకు విద్యతోపాటు విజ్ఞానం ముఖ్యమే

## విహరయాత్ర లో వాణి స్కూల్ విద్యార్థులు....

ప్రజా గొంతుక బచ్చన్నపేట మండలంబచ్చన్నపేట మండల కేంద్రంలోని శ్రీ వాణి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆదివారం రాత్రి విహరయాత్రకు వెళ్ళారు. పాఠశాల ప్రధానోపాద్యాయురాలు భాస్కరుని సుమలత ఆధ్వర్యంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు కలిసి వంద మంది మూడు బస్సుల్లో విహారయాత్రకు వెల్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చదువుతో పాటు విద్యార్థులకు విజ్ఞానం అందించేందుకు గాను ఈ విహరయాత్ర ఎంతో దోహదపడుతుందని అన్నారు. అందుకే విద్యార్థినీ, విద్యార్థులను మహబూబ్నగర్ జిల్లా పిల్లలమర్రి, మయూరి ఈకో పార్కు, జింకల పార్కు, మినీ జూపార్కు, జూరాల ప్రాజెక్టు, గద్వాల కోట, మన్యం



కొండ, శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయం, జోగులాంబ ఆలయంను సందర్శించారు. 800 ఏళ్ల నాటి పిల్లల మర్రి సుమారు మూడున్నర ఎకరాల్లో విస్తరించి ఉన్నదని, విద్యార్థులను ఎంతో ఆకట్టుకుందని ప్రధానోపాధ్యాయురాలు సుమలత తెలిపారు. మూడు రోజుల విహారయాత్రలో భాగంగా రెండో రోజు పర్యాటక ప్రాంతాలను సందర్శించి విద్యార్థులు ఎంతో సంబురం, సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# ప్రతి గ్రామంలో ఎర్ర జెండా ఎగరవేయాలి...తాళ్లపెల్లి సురేందర్




ప్రజా గొంతుక ఓదెల ప్రతినిధి:ఓదెల మండల కేంద్రం తో పాటు ప్రతి గ్రామంలో ఎర్ర జండా ఎగరవేయాలని భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 100 వసంతా ఉత్సవాలను ప్రతి గ్రామంలో మండలంలో ఘనంగా నిర్వహించాలి ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు తాళ్లపెల్లి సురేందర్ మాట్లాడుతూ,, భారతదేశంలో 1925 డిసెంబర్ 26న కాన్పూర్ నగరంలో ఏర్పడింది 100 వసంతలకు అడుగుపెడుతున్న సందర్భంగా భారత కమ్యూనిస్టు పార్టీ చరిత్రను ప్రజలకు వివరించడానికి ప్రతి సిపిఐ కార్యకర్త ప్రచారం నిర్వహించాలని బ్రిటిష్ సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా ఉద్యమాలు మహెూత్సవ ఉద్యమాలు నడిపింది శ్రామికులను సమీకరించి యూనియన్ ఏర్పాటు చేసి వారి హక్కుల కోసం 8 గంటల పని దినం కోసం న్యాయబద్ధమైన వేతనాల కోసం ఉద్యోగ భద్రత కోసం పోరాడింది విద్యార్థి యువజన సంఘాలు ఏర్పాటుచేసి ఉద్యమాలు నిర్వహించింది భారత కమ్యూనిస్టు పార్టీ అని వారన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలి

శేరిలింగంపల్లి ప్రతినిది డిసెంబర్ 23 (ప్రజాగొంతుక) : ప్రజా సమస్యల పరిష్కరమే ధ్యేయంగా అధికారులు పనిచేయాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు సూచించారు.సోమవారం హఫీజ్ పెట్ జలమండలి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ఎమ్మెల్యే గాంధీ పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంచి నీటి సరఫరా,యూజీడీ నిర్వహణపై కార్పొరేటర్లు మంజుల రఘునాథ్ రెడ్డి,ఉప్పలపాటి శ్రీకాంత్ లతో కలిసి జలమండలి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. పలు కాలనీ వాసుల నుండి వచ్చిన వినతి పత్రాలను పరిగణలోకి తీసుకొని అత్యవసర పనులపై తక్షణమే స్పందించి ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదు పై స్పందించాలని, ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా అన్ని రకాల చర్యలు తీసుకోవాలని, ప్రతి ఫిర్యాదుపై స్పందించాలని ఎమ్మెల్యే గాంధీ సూచించారు.అంతే కాకుండా పనులు చేపడుతున్న సమయంలో ప్రజలకు అంతరాయం కలుగకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఇక భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా డ్రైనేజీ, మంచినీటి పైపులైన్ల వ్యవస్థను ఆధునీకరించాలని అన్నారు. ప్రస్తుతం మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని చెప్పారు. సమస్యల పరిష్కారానికి శాశ్వత పరిష్కారం చేయాలని ఎమ్మెల్యే సూచించారు.ఈ కార్యక్రమంలో జలమండలి అధికారులు జీఎం నారాయణ,డిజిఎంలు వెంకటేశ్వర్లు, శరత్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మేనేజర్లు సుబ్రమణ్యం ,యాదయ్య, సందీప్ రెడ్డి, అభిషేక్ రెడ్డి, విక్రమ్ రెడ్డి, సునీత, రఘునాథ్ రెడ్డి, బాలింగ్ గౌతమ్ గౌడ్, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## పేద విద్యార్థుల బంగారు భవిష్యత్తుకు సంధయ్య మోమోరియల్ ట్రస్ట్ చేసే కృషి అభినందనీయం



శేరిలింగంపల్లి ప్రతినిది డిసెంబర్ 23 (ప్రజాగొంతుక) : శేరిలింగంపల్లి నియోజకవర్గం గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని రాయదుర్గం గ్రామం ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఖాజాగూడ జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సందయ్య మెమోరియల్ ట్రస్ట్ మరియు ఆర్.కే వై ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 10వ తరగతి విద్యార్థిని,విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటిరీయల్ పంపిణీ కార్యక్రమానికి చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి , బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,శేరిలింగంపల్లి నియోజకవర్గ ఇన్చార్జి సందయ్య మెమోరియల్ ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్ గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి లు ముఖ్య అతిథిలుగా హాజరై విద్యార్థిని,విద్యార్థులకు ఆల్ ఇన్ వన్ స్టడీ మెటిరీయల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పేద విద్యార్థుల విద్యా ప్రమాణాలు పెంచేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని, పదవ తరగతి విద్యార్థుల విద్యాభివృద్ధి కోసం సంధయ్య మోమోరియల్ ట్రస్ట్ చేపడుతున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు. అనంతరం రవి కుమార్ యాదవ్ మాట్లాడుతూ మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పదవ తరగతి పరీక్షలు అత్యంత కీలకమని, విద్యార్థులకు అన్ని సబ్జెక్టులు కలిపి ఆల్ ఇన్ వన్ గా మోడల్ ప్రశ్న పత్రాలు సంబంధించిన బుక్లెట్ అందజేయడం వలన పదవ తరగతి పరీక్షలలో విద్యార్థులు ఉన్నతమైన మార్కులు సాధించడానికి ఎంతగానో ఉపయోగపడతాయన్నారు.కష్టపడి చదివితే రానున్న జీవితంలో ఉజ్వల భవిష్యత్ ఉంటుందని తెలిపారు. అనంతరం గచ్చిబౌలి డివిజన్ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలోని విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు అవసరమైన అన్ని మౌలిక వసతులు కల్పించేందుకు కృషి చేస్తున్నామని, ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి మరింత మంది దాతలు ముందుకు వచ్చి పాఠశాలను అభివృద్ధి పరిచాలన్నారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించినప్పుడే మా కృషికి మంచి ఫలితం దక్కినట్టవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేజ బాబు, రాజశేఖర్,సీనియర్ నాయకులు, స్థానిక నేతలు,ప్రముఖులు, విద్యార్థులు,పాఠశాల సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్,కొమిరిశెట్టి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు

శేరిలింగంపల్లి ప్రతినిది డిసెంబర్ 23 ( ప్రజాగొంతుక) : సంక్రాంతి పండుగ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్, కొమిరిశెట్టి ఫౌండేషన్, సంయుక్తంగా మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు.ప్రతి కాలనీలో ప్రథమ, ద్వితీయ, తృతీయ ఐదు ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. జడ్జిలుగా డా.రజని,టి.వరలక్ష్మి వ్యవహారించారు.ఈ సందర్భంగా ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్,కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కె. సాయిబాబా మాట్లాడుతూ మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకలే పండుగలని అన్నారు. ధనుర్మాసంలో వచ్చే పండుగ సంక్రాంతి పండుగ అని, ఈ పండుగకు సమాజంలో ప్రత్యేకమైన విశిష్టత ఉందని అన్నారు. ఈ ధనుర్మాసంలో మహిళలు ఉదయాన్నే లేచి, ఇంటి పరిసరాలలు పరిశుభ్రం చేసుకొని, ఇంటి ముందు రకరకాల రంగులతో, రంగవల్లులు తీర్చి దిద్ది, గొబ్బెమ్మలతో అలకరించటం మన ప్రాచీన సంప్రదాయం అని అన్నారు. మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు పరిరక్షించి, భవిష్యత్తు తరాలకు అందించటానికి ఈ పోటీలు ఏర్పాటు చెయ్యటం జరిగిందని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి తీయటానికి అవకాశం ఉందని అన్నారు ఈ కార్యక్రమంలో %జ.=%. (చంద్ర రాజేశ్వరరావు) ఫౌండేషన్ డైరెక్టర్ (మహిళా విభాగం) జ్యోస్యభట్ల కల్పన, ట్రెజరర్ %జ. =%. ఫౌండేషన్ %ఎ%. చెన్నకేశవ రావు మరియు ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యుడు శివ రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

